


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శనివారం 10-06-2023 | సంపుటి : 04 | సంచిక : 248 | పేజీలు : 8 | వెల : రూ 3-00

# 'మీరు బాగుంటేనే.. ప్రజలు బాగుంటారు'.. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో సీఎం జగన్



అమరావతి: తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు శుక్రవారం కలిశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, జీపీఎస్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ.. సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల విషయంలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను 60 రోజుల్లోగా అమలు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కొత్తగా జీపీఎస్‌ను తీసుకురావడం, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, ప్రభుత్వంలో ఏపీవీవీపీ ఉద్యోగుల విలీనం, పీఆర్సీ కమిషన్‌ఏర్పాటు సహా రాష్ట్ర కేబినెట్, ఉద్యోగుల విషయంలో తీసుకున్న నిర్ణయాలపై ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి జరగాల్సిన మంచి ఏదైనా ఉద్యోగులకు చేస్తాం. ఉద్యోగులు అనేవారు ప్రభుత్వంలో భాగస్వాములు. ఉద్యోగులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని విశ్వసించిన ప్రభుత్వం మనది. మీ మనసులో కష్టం ఉండకుండా చూడాలన్నదే మా ఉద్దేశం అని సీఎం పేర్కొన్నారు."అందుకే పెన్షన్సహా కొన్ని పరిష్కారాల కోసం రెండేళ్లుగా తపనపడ్డాం. గతంలో ఎవ్వరూ కూడా ఈ సమస్యలకు పరిష్కారం చూపించడానికి తపనపడ్డ సందర్భాలు లేవు. ఉద్యోగులకు పరిష్కారం దొరకాలి, అంతేకాకుండా భావితరాలను కూడా దష్టిలో ఉంచుకోవాలి. దీన్ని దష్టిలో ఉంచుకుని జీపీఎస్ను తీసుకువచ్చాం. రిటైర్డ్ ఉద్యోగుల జీవన ప్రమాణాలను కూడా నిలబెట్టేదిగా జీపీఎస్‌ను రూపొందించాం. 62 ఏళ్లకు రిటైర్ అయితే 82 ఏళ్లలో కూడా అదే స్థాయిలో జీవన ప్రమాణాలు ఉండాలి. అందుకే ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని డీఆర్లు ఇచ్చేలా జీపీఎస్‌లో పొందుపరిచాం" అని సీఎం జగన్ చెప్పారు."ఉద్యోగులకు న్యాయం జరగాలి, మరోవైపు నడపలేని పరిస్థితులు కూడా రాకుండా ఉండాలి. సీపీఎస్‌లో లేనివి జీపీఎస్‌లో ఉన్నాయి. రెండేళ్ల పాటు జీపీఎస్‌పై ఆర్థికశాఖ సుదీర్ఘకసరత్తు చేసింది. దీని ఫలితంగానే జీపీఎస్‌ను రూపకల్పన చేశాం. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపైనా కూడా మంచి ఆలోచన చేశాం. సుప్రీంకోర్టు తీర్పులనుకూడా పరిగణలోకి తీసుకున్నాం. వారికి మంచి చేయాలన్న ఆలోచనతో అడుగులు ముందుకేశాం. అలాగే వైద్యవిధాన పరిషత్‌ఉద్యోగులనుకూడా ప్రభుత్వంలో విలీనం చేశాం. వారికీ మంచి పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకుంటున్నాం" అని సీఎం జగన్, ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో స్పష్టం చేశారు.

# మోదీతో 'చాట్‌జీపీటీ' సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ భేటీ



దిల్లీ: చాట్‌జీపీటీ ని రూపొందించిన ఓపెన్‌ఏఐ కంపెనీ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ గురువారం ప్రధాని నరేంద్ర మోదీ తో భేటీ అయ్యారు. భారత టెక్ రంగాన్ని మరింత మెరుగుపర్చడంలో కృత్రిమ మేధ (ఏఐ) పాత్ర చాలా కీలకమని ఈ సందర్భంగా మోదీ అభిప్రాయపడ్డారు. భారత పౌరుల సాధికారత కోసం జరుగుతున్న డిజిటల్ పరివర్తనను వేగవంతం చేసే అన్ని సహకారాలను స్వాగతిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రధాని మోదీ తో సమావేశం అద్భుతంగా జరిగిందని శామ్ ఆల్ట్‌మన్ అన్నారు. భారత టెక్ ప్రపంచంలో ఉన్న సామర్థ్యంపై విస్తృత చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. అలాగే కృత్రిమ మేధ (ఏఐ) వల్ల దేశం ఏ రకంగా ప్రయోజనం పొంద వచ్చో కూడా చర్చించామ న్నారు. ప్రధానమంత్రి కార్యాలయ ంలోని కీలక వ్యక్తులతో అయిన అన్ని చర్చలు ఫలవంతమ య్యాయని పేర్కొ న్నారు. మొత్తం ఆరు దేశాల పర్యట నలో భాగంగా ఆల్ట్‌మన్ (రాజీవ ంశ్రీబిఎజీని) భారత్‌కు వచ్చారు. నిన్న ఐఐఐటీ దిల్లీలో ఏఐ నుంచి భారత్ అందిపుచ్చుకునేందుకు ఉన్న అవకాశాలపై ఆయన ప్రసంగించారు.

# సీఎం జగన్‌ను కలిసిన సీఎంసీ ప్రతినిధుల బృందం



తాడేపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్(సీఎంసీ), వేలూరు, చిత్యూరు క్యాంపస్ ప్రతినిధుల బృందం గురువారం కలిసింది. సీఎంసీ వేలూరు ఆసుపత్రికి అనుబంధంగా చిత్తూరు క్యాంపస్ ఉంది. దీని అభివృద్ధికి సంబంధించి సీఎం జగన్‌తో చర్చించింది సదరు బృందం. చిత్తూరు క్యాంపస్‌లో మెడికల్ సెంటర్‌తో కూడిన మెడికల్ కాలేజ్, హాస్పిటల్, నర్సింగ్ కాలేజ్, ఆరోగ్య సేవలకు అనుబంధంగా ఉండే కోర్సులతో కూడిన కాలేజ్‌ల ఏర్పాటుకు అవసరమైన సహకారం అందించాలని సీఎం జగన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సీఎం జగన్ సానుకూలంగా స్పందించారు. సీఎంసీకి ప్రభుత్వం నుంచి అవసరమైన పూర్తి సహకారం ఇస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. సీఎంసీ ద్వారా అత్యుత్తమ వైద్య సేవలు ఏపీ ప్రజలకు అందుబాటులోకి రావడం సంతోషకరమని, ఏపీ ఆరోగ్యం రంగంలో ఇదొక గొప్ప విజయంగా భావిస్తున్నామని సీఎం జగన్ తెలిపారు. ఇప్పటికే చిత్తూరులో సెకండరీ కేర్ ఆసుపత్రిని నిర్వహిస్తున్నట్లు, దానిని అతి త్వరలో 300 పడకల ఆసుపత్రిగా విస్తరించనున్నట్లు సీఎం జగన్‌కు సీఎంసీ బృందం వివరించింది. ఈ సమావేశంలో పాల్గొన్న సీఎం స్పెషల్ సీఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య, సీఎంసీ డైరెక్టర్ డా. విక్రమ్ మాథ్యూస్, మాజీ డైరెక్టర్ డా. సురంజన్ తదితరులు పాల్గొన్నారు.

# రాఘవ్ బెయిల్ 15 నుంచి 5 రోజులకు కుదింపు

దిల్లీ: దిల్లీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మాగుంట రాఘవ్‌కు బెయిల్ మంజూరుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. దిల్లీ హైకోర్టు 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇవ్వడాన్ని ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. మాగుంట రాఘవ్ బెయిల్‌ను 15 రోజుల నుంచి ఐదు రోజులకు కుదించింది. ఈనెల 12న స్థానిక కోర్టులో హాజరుకావాలని సుప్రీంకోర్టు ఆదేశించింది."బెయిల్ పొందే విషయంలో రాఘవ్ కోర్టుకు అబద్ధాలు చెప్పారు. మోసపూరితంగా బెయిల్ పొందారు. తొలుత అమ్మమ్మకు, తర్వాత నానమ్మకు అనారోగ్యం అన్నారు. ఆ తర్వాత భార్య ఆత్మహత్యాయత్నం పేరుతో తప్పుడు ఆధారాలు ఇవ్వబోయారు. నివేదికలు, ధ్రువపత్రాలు పరిశీలించాలంటే పిటిషన్ వెనక్కి తీసుకున్నారు. ధనవంతులు ఇలాంటి వైద్య నివేదికలు తేవడం పరిపాటిగా మారింది. రాఘవ్‌కు సాధారణ బెయిల్ ఇచ్చేందుకు ట్రయల్ కోర్టు నిరాకరించింది. కుటుంబసభ్యుల అనారోగ్యం పేరుతో మధ్యంతర బెయిల్‌కు ప్రయత్నిస్తున్నారు" అని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు.

# సెల్ఫీలు దిగలేదని కోడిగుడ్లు విసురుతుంటే మాకేం? సంబంధం?: పేర్ని నాని



తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు అండగా నిలిచారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. సీఎం జగన్ చెప్పాడంటే చేస్తాడనే నమ్మ?కం, ఆశా ప్రజల్లో ఉంది అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. కాగా, పేర్ని నాని శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను సీఎం జగన్ నెరవేర్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు ఏరోజూ మేనిఫెస్టోను పట్టించుకోలేదు. కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. వైద్యవిధాన పరిషత్‌లో సమస్యలు పరిష్కరించాం. సీఎం జగన్ చెప్పాడంటే చేస్తాడని ప్రజలు ఆశావహదృక్పథంతో ఉన్నారు. 99 శాతం హామీలను సీఎం జగన్ నెరవేర్చారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను సీఎం జగన్ నెరవేర్చారు. కమిటీల పేరుతో కాలయాపన చేసి కాంట్రాక్ట్ ఉద్యోగులకు అన్యాయం చేశారు. ఉద్యోగుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకున్నది సీఎం జగనే. ఉద్యోగుల సమస్యలను మనసుతో ఆలోచించే వ్యక్తి సీఎం జగన్. నారా లోకేశ్ కనీసం ఒక పార్టీకి అధ్యక్షుడు కూడా కాదు. కనీసం ఎమ్మెల్యే కూడా కాదు. 10 మంది జనం కనబడగానే ఇష్టమొచ్చినట్టు మాట్లాడే వ్యక్తి లోకేశ్. ఓ మాజీ సీఎం కుమారుడికి ఇవ్వాల్సిన భద్రత కంటే ఎక్కువే ఇచ్చాం. మీ పార్టీ వాళ్లు కోడిగుడ్లు విసిరితే రక్షణ కరువవడం ఏంటి?. మీ పార్టీ కార్యకర్తలకు ముందు క్రమశిక్షణ నేర్పించండి. సెల్ఫీలు దిగలేదని కోడిగుడ్లు విసురుతుంటే మాకేం? సంబంధం?. ఉద్యోగులు ఉద్యమం చేయకుండా ఒక్క పీఆర్సీ అయినా అమలైందా?. ఉద్యోగులు రోడ్డెక్కకుండా 12వ పీఆర్సీని సీఎం జగన్ అమలు చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని చంద్రబాబు చెప్పారు అమలైందా? అని ప్రశ్నించారు.

# సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ తెస్తామని సీఎం హామీ ఇచ్చారు: వెంకట్రామిరెడ్డి

తాడేపల్లి: ఏపీ ఎన్జీవో నేతలు తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని శుక్రవారం కలిశారు. ఉద్యోగ సంఘాల నేతల్లో ఏపీ ఉద్యోగ ఐకాస అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, శివారెడ్డి, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, తదితరులు ఉన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఉద్యోగులకు కాంట్రిబ్యూషన్ లేని ఫించను ఇవ్వాలని సీఎంను కోరామని వెల్లడించారు. దీనిపై సీఎం స్పందిస్తూ కాంట్రిబ్యూషన్ లేని విధానం భారమవుతుందన్నారని చెప్పారన్నారు. ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరణకు



మంత్రులు, సీఎస్ కృషి చేశారని ఏపీ ఉద్యోగ ఐకాస అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు కొనియాడారు. కేబినెట్‌లో 12వ పీఆర్సీ ప్రకటన, ఉద్యోగుల బకాయిలను 36 విడతల్లో ఇచ్చేలా చర్యలు, అన్ని జిల్లాల్లో ఒకే హెచ్‌ఆర్‌ఏ ఇచ్చినందుకు సీఎంకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం ఉద్యోగులకు కల్పిస్తున్న సదుపాయాలను స్వాగతిస్తున్నామని బండి శ్రీనివాస్ తెలిపారు. జీపీఎస్‌లో ఉద్యోగికి నష్టం జరిగినా ప్రభుత్వానిదే బాధ్యత అని సీఎం తెలిపారన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ తెస్తామని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. ఓపీఎస్‌తో సమానంగా లబ్ధి కలిగించేలా జీపీఎస్‌ను తీసుకొచ్చారన్నారు. "జీపీఎస్‌తో నష్టం ఉండదని, ఉద్యోగులకు మేలు జరుగుతుందని సీఎం చెప్పారు. జీపీఎస్.. దేశానికి రోల్ మోడల్‌గా ఉంటుందన్నారు. ఉద్యోగులు రిటైర్ అయ్యాక భద్రత కల్పించేలా జీపీఎస్ తెచ్చామని చెప్పారు. జీపీఎస్ తీసుకువచ్చిన సీఎంకు ధన్యావాదాలు తెలిపాం" అని వెల్లడించారు.

# లోక్‌సభ ఎన్నికలకు సన్నాహాలు? ఈవిఎంల తొలి స్థాయి చెకింగ్!

తొలి స్థాయి చెకింగ్ ప్రక్రియలో భాగంగా 'మాక్ పోల్స్'



న్యూఢిల్లీ: 2024 లోక్‌సభ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నాహాలు మొదలయ్యాయి. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా వినియోగించనున్న ఈవిఎం, పేపర్‌ట్రయిల్ మెషిన్ల తొలి దశ చెకింగ్ ప్రక్రియను మొదలెట్టారని అధికార వర్గాలు తెలిపాయి. తొలి దశ చెక్ ప్రక్రియలో భాగంగా 'మాక్ పోల్స్' నిర్వహిస్తారని వారు తెలిపారు. దశల వారీగా ఈ తొలి దశ చెక్ ప్రక్రియను దేశవ్యాప్తంగా చేపడతారు. కేరళలోని వాయ్‌నాడ్ లోక్‌సభ నియోజకవర్గానికి ఈ మాక్ పోల్ జరుగుతున్నట్లు అధికారి తెలిపారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని కోల్పోవడంతో ఈ స్థానం ప్రస్తుతం ఖాళీగా ఉంది. అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాల్లో?తెలంగాణ, రాజస్థాన్, మిజోరం, ఛత్తీస్‌గఢ్, మఝ్యప్రదేశ్ కూడా ఈ తొలి దశ చెక్ చేపట్టనున్నారు. ప్రస్తుతం వాయనాడ్, పుణే, ఛంద్రపూర్, ఘాజీపూర్, అంబాల లోక్‌సభ సీట్లు ఖాళీగా ఉన్నాయి. తొలి దశ చెక్‌లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు, పేపర్‌ట్రయల్ మెషిన్లను రెండు ప్రభుత్వ సంస్థలైన బిఈఎల్, ఈసిఐఎల్ చెక్ చేస్తాయి. పాడయిన మెషిన్లను రిపేర్ కోసం తయారీదారు వద్దకు పంపుతారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలోనే మెషిన్లను చెక్ చేయడానికి మాక్ పోల్ నిర్వహిస్తారు.

# మణిపూర్‌లో ఇంటర్నెట్ షట్‌డౌన్‌పై విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ!

ఇంఫాల్: హింసాకాండకు గురైన మణిపూర్‌లో ఇంటర్నెట్ షట్‌డౌన్‌ను సవాలుచేస్తూ దాఖలైని పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు శుక్రవారం నిరాకరించింది. 'ఇప్పటికే ఈ విషయం హైకోర్టులో ఉండగా, మళ్లీ ఈ డుప్లికేట్ వినతి ఎందుకు? కోర్టు తిరిగి తెరుచుకున్నాక రెగ్యులర్ ధర్మాసనం ముందుకు ఇది రాగలదు' అని వెకేషన్ బెంచ్ న్యాయమూర్తులు అనిరుద్ధ బోస్, రాజేశ్ బిండాల్ తెలిపారు. సుప్రీంకోర్టు జూలై 3న తిరిగి తెరుచుకోనున్నది. అప్పటి వరకు అర్జెంట్ విషయాలను వెకేషన్ బెంచ్ విచారిస్తోంది. పిటిషనర్ల తరఫున ధర్మాసనం ముందు హాజరైన న్యాయవాది షాదాన్ ఫరాసత్ 35 రోజులుగా



మణిపూర్‌లో ఇంటర్నెట్ మూసివేసి ఉందన్నారు. మణిపూర్ రాష్ట్రం తరఫున హాజరైన న్యాయవాది పుఖ్రంబం రమేశ్ కుమార్ వాదనలు వినిపిస్తూ ఇప్పటికే మణిపూర్ హైకోర్టులో ఐదు పిటీషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, అవి ఇంటర్నెట్ నిషేధాన్ని కూడా సవాలు చేస్తున్నాయన్నారు. అప్పుడు ధర్మాసనం తాజా పిటిషన్ నిర్ణీత సమయంలో మాత్రమే రావాలని పేర్కొంది. మణిపూర్‌లో మే 3న మొదలైన మెయిటీ, కుకీల తెగల ఘర్షణ కారణంగా ఇప్పటి వరకు కనీసం 102 మంది చనిపోయారు, 300 మందికి గాయాలయ్యాయి,

# సంపాదకీయం

శనివారం 10-06-2023

## నితీశ్ ప్రయత్నాలకు ఆదిలోనే హంసపాదు

సార్వత్రిక ఎన్నికలపై అన్ని రాజకీయ పార్టీలు కసరత్తు ముమ్మరం చేశాయి. వరుసగా మూడోసారి అధికార పగ్గాలు సొంతం చేసుకోవాలని కమలనాథులు ఉవ్విళ్లూరుతున్నారు. అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనూహ్య ఫలితాలు వస్తాయని.. బీజేపీ గద్దె దిగడం ఖాయమని అమెరికా పర్యటనలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తంచేశారు. బీజేపీని ఇంటికి సాగనంపే సత్తా ప్రతిపక్ష కూటమికి ఉందన్న ఆయన.. దీనికి సంబంధించి అన్ని ప్రతిపక్ష పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు వెల్లడించారు.  జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమి ఏర్పాటుకు సంబంధించి కాంగ్రెస్ నేతలతో పాటు ఇతర విపక్ష నేతలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా బీజేపీయేతర పార్టీలను ఏకంచేసేందుకు బీహార్ సీఎం నితీశ్ కుమార్ తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. గత నెల ముంబయిలో పర్యటించిన నితీష్.. ఎన్సీపీ అధినేత శరద్ పవార్, శివసేన(ఉద్ధవ్ వర్గం) చీఫ్ ఉద్ధవ్ థాక్రేలను కలిశారు. అలాగే కొల్‌కతాలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, లక్నోలో అఖిలేష్ యాదవ్‌లను నితీష్ కుమార్ కలిశారు. జాతీయ స్థాయిలో ప్రతిపక్ష కూటమిపై వారితో చర్చించి.. పాట్నాలో నిర్వహించే ప్రతిపక్ష పార్టీల సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు. అటు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీతోనూ సమావేశమై ప్రతిపక్ష కూటమి ఏర్పాటుపై చర్చించారు. నితీష్ కుమార్ వెంట ఆర్జేడీ నేత, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వి ప్రసాద్ యాదవ్ కూడా ప్రతిపక్ష నేతలను కలిశారు. ఐక్య విపక్ష కూటమి ఏర్పాటు దిశగా మరో ముందడుగు పడనుంది. పాట్నాలో నితీష్ నిర్వహించనున్న ప్రతిపక్ష పార్టీల ఐక్యతా సమావేశానికి ముహుర్తం ఖరారయ్యింది. జూన్ 23న నీతీష్ కుమార్ నిర్వహించనున్న ఈ సమావేశానికి.. వీలయినంత ఎక్కువ పార్టీలను ప్రతిపక్ష కూటమి కిందకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు హాజరవుతారని తెలుస్తోంది.ముందుగా జూన్ 12న ఈ సమావేశాన్ని పాట్నాలో నిర్వహించాలని జేడీయు, ఆర్జేడీ నేతలు భావించారు. అయితే తమను సంప్రదించకుండానే తేదీని ఖరారు చేయడంపై కాంగ్రెస్ అసంతృప్తి వ్యక్తంచేయడంతో ఈ సమావేశాన్ని వాయిదావేశారు. ఈ సమావేశాన్ని జూన్ 23న నిర్వహించాలని నిర్ణయించినట్లు పాట్నాలో తేజస్వి యాదవ్ వెల్లడించారు. ఈ సమావేశంలో యూపీ మాజీ సీఎం, సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్, శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్దవ్ థాకరే, ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్, వామపక్ష సీనియర్ నేతలు డీ రాజా, సీతారాం ఏచూరీ, దీపన్‌కర్ భట్టాచార్య తదితరులు కూడా పాల్గొంటారని తేజస్వి యాదవ్ తెలిపారు.బీహార్‌లో బీజేపీని గద్దె దించేందుకు ప్రతిపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి మహాకూటమి ఏర్పాటు చేయడంలో తన తండ్రి, ఆర్జేడీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్, సీఎం నితీశ్ కుమార్ విజయం సాధించారని తేజస్వి యాదవ్ కొనియాడారు. ఇదే తరహాలో జాతీయ స్థాయిలోనూ బీజేపీయేతర పార్టీలను ఏకతాటిపైకి తీసుకొచ్చే లక్ష్యంతో ఇప్పుడు పనిచేస్తున్నట్లు చెప్పారు. ప్రజాస్వామ్యానికి బీజేపీ పాతరవేస్తోందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే విపక్షాలను ఏకం చేస్తున్నట్లు తెలిపారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చే అంశంపై విపక్ష నేతలు చర్చించనున్నారు. బీజేపీ వ్యతిరేక ఓటు విపక్షాల మధ్య చీలిపోతే బీజేపీ గెలిచే అవకాశం ఉంటుంది.. అందుకే కనీసం 450 లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీని ఢీకొనే ప్రతిపక్ష అభ్యర్థి ఒక్కరు మాత్రమే బరిలో నిలిచేలా చూడాలని భావిస్తున్నారు. తద్వారా బీజేపీ విజయావకాశాలను అడ్డుకోవచ్చని భావిస్తున్నారు. పాట్నాలో ఈ అంశంపై ప్రతిపక్ష నేతలు ప్రధానంగా చర్చించే అవకాశముంది. ఈ ప్రతిపాదన మేరకు కాంగ్రెస్ ? బీజేపీ మధ్య ప్రధాన పోటీ ఉండే రాష్ట్రాల్లో ఇతర విపక్ష అభ్యర్థులు ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటారు. ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో బీజేపీపై కాంగ్రెస్ పోటీ చేయకూడదు. దీంతో అక్కడ బీజేపీ-ప్రాంతీయ పార్టీల మధ్యే ప్రధాన పోటీ నెలకొంటుంది. అయితే కేరళా తదితర కొన్ని రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీలే ప్రధాన రాజకీయ ప్రత్యర్థులుగా ఉంటే అక్కడ ఈ అవగాహన సాధ్యంకాకపోవచ్చని రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. మరో వైపు కాంగ్రెస్ పార్టీతో వివిధ ప్రతిపక్షాలకు ఏకీభావం కుదిరే అవకాశాలు బహు తక్కువ. కొన్ని రాష్ట్రాల్లో అది సాటి ప్రతిపక్షాలను ఎదుర్కోవలసి వుంటుంది. కాంగ్రెస్ లేకుండా మిగతా ప్రతిపక్షాలన్నీ ఒక్క త్రాటి మీదికి వస్తే ఎలా వుంటుందనే అంశం మీద కూడా చర్చ చాలానే జరిగింది. అది ఆశించిన ప్రయోజనం కలిగించబోదనే భయాలున్నాయి. ఎందుకంటే కాంగ్రెస్ అధికారంలో వున్నా లేకపోయినా ఎక్కువ రాష్ట్రాల్లో ఉనికిని కలిగి వుంది. గతంలో మాదిరిగా ఈసారి కూడా ఒంటరిగానే బిజెపితో పోరాడి కేంద్రంలో మళ్ళీ ఏకైక అధికార పక్షంగా చక్రం తిప్పుదామనే కోరిక దానిలో లేకపోలేదు. మొన్నటి కర్ణాటక విజయం తర్వాత అది ఇంకా పెరిగి వుండవచ్చు. కాని మతతత్వ బలంతో ఉత్తరాదిలో బాగా వేళ్ళూనుకొన్న బిజెపిని కాంగ్రెస్ ఒంటరిగా ఓడించడం తేలిక కాదు. అందుచేత ఐక్య ప్రతిపక్షంతో కలిసి అడుగులు వేయక తప్పని పరిస్థితిలో అది వుంది. చివరికి బిజెపి వ్యతిరేక ప్రతిపక్ష కూటమి ఏ రూపు తీసుకొంటుందో ఇప్పటికైతే ఊహకు అతీతమైన విషయమే. కాని భారతీయ జనతా పార్టీ సెక్యులర్ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక విలువలను బలి తీసుకొంటున్న తీరును గమనిస్తే దానిని మట్టి కరిపించే దిశగా ప్రతిపక్షాల మధ్య ఏ మేరకు అవగాహన కుదిరినా అది హర్షించదగినదే అనిపించడం ఆక్షేపించదగినది కాదు.

# భూములలరీ సర్వే ను త్వరగా పూర్తి చేయాలి..

### జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య.



కర్నూలు ప్రతినిధి జూన్ 9  విభారే న్యూస్:- భూముల సర్వే పై సర్వేయర్లు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, కర్నూలు డివిజన్లో జరుగుతున్న రీ సర్వే ను వేగవంతంగా పూర్తి చేయాలనిజాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సదస్సుకు హాజరైన సిబ్బంది ని ఆదేశించారు .శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు మరియు భూ రక్ష పథకంపై సర్వేయర్లకు జరిగిన కర్నూల్ డివిజన్ స్థాయి శిక్షణ కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ గ్రామాలలో భూముల సమస్యలను నివారించుట కొరకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 100 సంవత్సరాల తర్వాత గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో వ్యవసాయ, గ్రామ కంఠం, స్థిరాస్తులకు సంబంధించిన రీ సర్వే చేస్తున్నారని అన్నారు.  గ్రామ మరియు మండల సర్వేయర్లకు భూముల సర్వే పై పూర్తి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈరోజు ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఖచ్చితమైన కొలతలు, సమస్యలు లేకుండా సర్వే చేయుట కొరకు గాను మండల స్థాయి, డివిజన్ స్థాయి, జిల్లాస్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.  ఈ సర్వే కార్యక్రమాన్ని అధునాతన పరికరాలతో డ్రోన్స్ మరియు హెలికాప్టర్ల ద్వారా భూములను సర్వే చేయడం జరుగుతుందన్నారు. సర్వేలో సర్వేయర్లు, విఆర్ఓ లు ఎలాంటి పొరపాట్లు జరగకుండా సర్వే చేయాలన్నారు. ఇందులో సర్వే టైంలో తొలుతగా గ్రామ సరిహద్దులను అంటే గ్రామ కంఠం ఏర్పాటు ఆ గ్రామంలోని ప్రభుత్వ భూముల సరిహద్దులు ఏర్పాటు  చేయాలని సర్వేయర్లకు, వీఆర్వో లకు సూచించారు. గ్రౌండ్ ట్రుతింగ్ కు వెళ్లే ముందు పూర్తి కాన్సెప్ట్ తెలుసుకొని వెళ్లాలన్నారు, కర్నూల్ డివిజన్లో జరుగుతున్న రీ సర్వే ప్రక్రియ ను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలన్నారు. రీ సర్వేకు వెళ్లే సిబ్బంది ఉదయం ఏడు గంటలకి వెళ్లాలని అన్నారు. సర్వేలో ఒక్కసారి వచ్చిన ఇష్యు మరల రాకుండా చూడాలని ఆదేశించారు. సర్వే టైంలో నంబర్ ఎలా ఇవ్వాలి అనేదానిపై, డ్రోన్ ద్వారా సర్వే చేసినపుడు ల్యాండ్ ఇమేజ్ ఎలా తీసుకోవాలి, సెక్షన్ 13 నోటిఫికేషన్ గురించి, ఫైనల్ ఆర్ఓఆర్ పబ్లికేషన్ ఎలా చేయాలి, ఫీల్డ్ పిఓఎల్ఆర్ ల గురించి, ఏదైనా పొరపాటు జరుగుతే ఎలా సరిదిద్దుకోవాలి, కో రిలేషన్ మ్యాపింగ్ గురించి, వచ్చిన అప్పీల్స్ ను మొబైల్ మెజిస్ట్రేట్ ఏ విధంగా డిస్పోస్ చేయాలి, ఫీల్డ్ విజిట్ చేసినప్పుడు ఆర్ఎస్ఆర్ లో నమోదు ప్రక్రియపై, కో రీలేషన్ మ్యాప్ పై, స్టోన్ రిలేషన్ మ్యాప్, యూనిక్ ఐడి, పర్సనల్ ఇన్ఫర్మేషన్ రిజిస్టర్, తదితర అంశాలపై హాజరైన సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ హరిప్రసాద్, ల్యాండ్ సర్వే ఏడి  రామ్మోహన్, డిప్యూటీ కలెక్టర్ నాగ ప్రసన్నలక్ష్మి , ఆఎ విజయ సారథి, తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్ లు, కర్నూల్ డివిజన్ లోని సర్వేర్లు, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సమస్యలు పరిష్కారం కోసం సంక్షేమ దివస్ : ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి.



జూన్ 9 ఏలూరు జిల్లా ప్రస్థానం వి. విశ్వనాథ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి యొక్క ఆదేశాలపై పోలీస్ సంక్షేమ దివస్" ((గ్రీవెన్స్ డే)" శుక్రవారం  నాడు పోలీసు సిబ్బంది యొక్క శాఖాపరమైన  సమస్యల సంక్షేమ దివాసును ఏలూరు జిల్లా ఎస్పీ  మేరీ ప్రశాంతి  ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లు మరియు విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ సిబ్బంది, హోమ్ గార్డ్స్ వారి యొక్క సమస్యలు గురించి ఎస్పీ కి తెలియజేశారు. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి సిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలిసికొని వాటిపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బందికి భరోసా కల్పించారు.ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయం అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మేరీ ప్రశాంతి మాట్లాడుతూ విధి నిర్వహణలో నిమగ్నమైన సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమం ద్వారా  సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకోని పరిష్కరిస్తున్నారు. విధుల్లో సిబ్బంది ఇబ్బంది పడకుండా వారి సమస్యల తొలగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చెయ్యటమే లక్ష్యమని తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో  ఎస్.బి ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు  మరియు పోలీస్ ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ పూల్ లో సదుపాయాలు చేపట్టండి : జిల్లా కలెక్టర్ డా.సృజన

కర్నూలు ప్రతినిధి, జూన్, 09 (వి బారే న్యూస్) : జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్ నందు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేయాలని సెట్కూరు సిఈఓను కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం కర్నూలు నగరంలోని జిల్లా క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పూల్, ఔట్ డోర్ స్టేడియంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఎంత మంది ఈత నేర్చుకోవడానికి వస్తారు అని సెట్కూరు సిఈఓను అడుగగా సుమారు 500 మంది 6 బ్యాచులుగా విభజించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈతకు అవసరమయ్యే నీటిని శుద్ధి చేసే కేంద్రం సక్రమంగా పని చేస్తుందా లేదా అడుగగా బాగానే పనిచేస్తుందని కలెక్టర్ కు సిఈఓ తెలిపారు. అనంతరం స్నానపు గదులను పరిశీలించి వాటికి అవసరమైన మౌలిక సదుపాయాలైన షవర్ హెడ్స్ ఎందుకు లేవు అని కలెక్టర్ అడుగగా స్నానపు గదులు నిర్మించి సుమారు చాలా సంవత్సరాలు అయిందని తెలుపగా వాటిని తొలగించి నూతన స్నానపు గదులు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సెట్కూరు సిఈఓను కలెక్టర్ ఆదేశించారు. ఓపెన్ షెడ్ నందు కూడా దుస్తులు మార్చుకునేందుకు తెరలు ఏర్పాటు చేయడంతో పాటు స్విమ్మింగ్ శిక్షణ కేంద్రాన్ని సుందరీకరణ చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సిఈఓకు కలెక్టర్ సూచించారు. అదే విధంగా ఆవరణంలో కూడా ప్రకటనల ద్వారా ఆర్థికంగా కొంత లబ్ధి చేకూరుతుందని కలెక్టర్ కు సిఈఓ తెలుపగా అందుకు తగిన విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. శిక్షణ కేంద్రంలోని శిక్షకులతో మాట్లాడుతూ ఈత నేర్పించడానికి అవసరమయ్యే వస్తువులు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకొని చిన్నారులకు శిక్షణ ఇచ్చే సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం స్థానిక ఔట్ డోర్ స్టేడియంను కలెక్టర్ పరిశీలిస్తూ ఇక్కడ ఏ ఆటలకు శిక్షణ ఇస్తారు అని అడుగగా ఆర్చరీ, యోగ, ఫెన్సింగ్, స్కేటింగ్, వాలిబాల్ తదితర ఆటల్లో శిక్షణ ఇచ్చేందుకు అనుభవజ్ఞులైన శిక్షకులు ఉన్నారని సిఈఓ కలెక్టర్ కు వివరించారు. ఉదయాన్నే వాకింగ్ కోసం వచ్చే వారి వల్ల మైదానం చాలా వరకు రఫ్ అవుతుందని దాని వల్ల క్రీడాకారులకు చాలా ఇబ్బంది అవుతుందని కలెక్టర్ కు సదరు అంశం వివరించగా



క్రీడాకారులకు ఒక సమయం, వాకింగ్ కోసం వచ్చే వారికి ఒక ప్రత్యేక సమయం కేటాయించడంతో పాటు ఔట్ డోర్ స్టేడియం నందు అవసరమైన మరమ్మత్తులు చేయించాలని సిఈఓకు సూచించారు. జిమ్నాస్టిక్స్ శిక్షణ కేంద్రం నందు కూడా విద్యార్థుల కోసం చేంజింగ్ రూమ్స్, వాష్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. స్టేడియం నిర్వహణ కోసం మీకు ఇచ్చిన నిధులతో చాలా బాగా నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ సిఈఓను అభినందించారు. ఔట్ డోర్ స్టేడియం నందు శిక్షణ ఇస్తున్న శిక్షకులతో మాట్లాడుతూ వారికి ఇంకేమైనా సదుపాయాలు అవసరమా అని అడుగగా ఆర్చరీ కోసం ప్రత్యేక స్థలం కావాలని కోచ్ అడుగగా కలెక్టర్ స్పందిస్తూ ఆర్చరీ కోసం 50మీటర్ల స్థలం ఉన్న పార్కును గుర్తించి వారం రోజులలోపు నివేదిక ఇవ్వాలని, అదే విధంగా యోగ శిక్షణ కేంద్రానికి కూడా అనువైన స్థలాన్ని గుర్తించాలని సిఈఓ, మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. వాలీబాల్ కోర్టుకు ఎర్రమట్టి అవసరమని కోరగా ఏర్పాటు చేస్తామన్నారు. సాండ్ ట్రాక్, రోయింగ్ ఎక్విప్మెంట్, వెయిట్ లిఫ్టింగ్, జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిఈఓను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా ఔట్ డోర్ స్టేడియంనకు ఎక్కువ విద్యుత్ భారం పడుతుందని అందుకుగాను సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చూడాలని కలెక్టర్ ను సిఈఓ కోరగా అందుకు సంబంధించిన అధికారులు వచ్చి తనిఖీ చేసి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పిల్లలు ఎక్కువ శాతం వేరే ప్రాంతాలకు వెళ్ళినపుడు వారు ఆర్థికంగా చాలా ఎక్కువ అవుతుందని దాని వారు భరించలేకపోవడం వల్ల అసోసియేషన్ సభ్యుల మీద ఆధారపడాల్సి వస్తుందని కొన్ని సమయంలో వారు అందుబాటులో ఉండకపోవడం వల్ల క్రీడాకారులు చాలా మంది క్రీడలకు దూరం అవుతున్నారని కలెక్టర్ కు తెలుపగా అందుకు ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసి వాటి ద్వారా వారికి అవసరమైన ఆర్థిక సహాయం అందజేసే చర్యలు తీసుకోవాలన్నారు. క్రీడా సంస్థ ఆధ్వర్యంలో ఉన్న కాంప్లెక్స్ లులైన (గూడూరు, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు)లో ఉన్న షాపుల అద్దెలపై సీఈఓ తో ఆరా తీశారు. ఆదోని ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం 20శాతం వరకు నిర్మించి అపి వేయడం జరిగిందని కలెక్టర్ కు తెలువగా ఆదోని డెవలప్మెంట్ సమావేశంలో ఈ అంశాన్ని చర్చించి పరిష్కరిస్తామని కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట సెట్కూరు సిఈఓ వి.వి.రమణ, క్రీడా సంఘాల ప్రతినిధులు, శిక్షకులు తదితరులు ఉన్నారు.

# రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం తథ్యం.

### జోస్యం చెప్పిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యం. సుధాకర్ బాబు.



కర్నూలు జూన్ 9 విభారె న్యూస్.రానున్న రోజుల్లో జరిగే ఎన్నికల్లో భారత దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ కావడం తథ్యం అని కర్నూల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం. సుధాకర్ బాబు తెలిపారు. డిసిసి అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గాల ఇన్చార్జులు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ పదవులను ఆశించక ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు జోడోయాత్ర చేపట్టి వారి కష్టాలను తెలుసుకున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. దేశ స్వాతంత్రం కోసం పోరాడి దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం ఇందిరా గాంధీ కుటుంబం అన్నారు. తాను పార్టీలో కర్నూలు మున్సిపల్ చైర్మన్ గా ఎమ్మెల్సీగా డిసిసి అధ్యక్షులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది అన్నారు.ఒక దళితుడిని అని చూడక పార్టీ కోసం కృషి చేసిన తనకు అనేక పదవులు లభించడం జరిగిందన్నారు. పార్టీలో పని చేసే కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు.తన ఊహ వచ్చినా నాటి నుండి కాంగ్రెస్ పార్టీలో సుమారు 50 సంవత్సరాలు పైగా పార్టీ సేవలు అందిస్తే, కొంతమంది నేతలు జీర్ణించుకోలేకపోయారన్నారు. తనను పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. తప్పని పరిస్థితుల్లో పార్టీ మారాను తప్ప, కాంగ్రెస్ పార్టీ పట్ల వ్యతిరేకత కాదన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తూరు సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ పార్టీలో ఉన్న నియోజకవర్గ ఇన్చార్జిలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కార్యకర్తల మనోభావాలను దెబ్బ తినకుండా వారితో మమేకమై పార్టీని ముందుకు తీసుకెళ్లాలని ఆయన కోరారు. సుధాకర్ బాబు గారి ఏడాది పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందని, కుల మతం వర్గం బేధం లేకుండా పార్టీకి పనిచేసే వారిని గుర్తించి పదవులను అప్పగించి, పార్టీ కార్యక్రమాలను ముందుకు సాగేలా ప్రజా సమస్యలను తెలుసుకొని ప్రజల మధ్య ఉండాలని వారి సూచన అభినందనీయం అన్నారు. పదవులను తీసుకున్నవారు అలంకార పాత్ర వహించకుండా పార్టీని విస్తరింప చేసుకుంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ చేపట్టిన  జోడో యాత్రకు ప్రజాస్పందన లభించడం జరిగింది అన్నారు. రాహుల్ గాంధీ దేశ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు.రాహుల్ గాంధీకి జరిగిన అవమానాలు నిందలు ఎన్ని వచ్చినా  ద్వేషాన్ని పెంచుకోకుండా ప్రభుత్వ వైఫల్యాన్ని ఎత్తి చూపిస్తూ ప్రజలకు ప్రేమను పంచారన్నారు.ఈ కార్యక్రమంలో కర్నూలు సిటీ అధ్యక్షులు జాన్ విల్సన్ ఆదోని ఇంచార్జి దేవిశెట్టి ప్రకాష్ డిసిసి ప్రధాన కార్యదర్శి ఖాసీం వలి ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్ సి బజారన్న డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ అమరేందర్ రెడ్డి సిటీ  మైనారిటీ సెల్ చైర్మన్ ఖాజాహుస్సేన్, సిటీ మహిళా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, సిటీ ఎస్సీ సెల్ డబ్ల్యు సత్యరాజు, ఆలూరు కాంగ్రెస్ నాయకులు మహేంద్ర నాయుడు,కాంగ్రెస్ నాయకులు వెంకట స్వామి ,సాంబ శివుడు,డేవిడ్ పాల్ బివి సుబ్రహ్మణ్యం శివానంద్, అభి నాయుడు వసి బాషా సాంబశివుడు,ఐ ఎన్ టి యు సి , కె ఆనందం, బిటి స్వామి,మహిళా కాంగ్రెస్  కే వెంకటలక్ష్మి ఎల్లమ్మ, మద్దమ్మ, మొదలైన వారు పాల్గొన్నారు.

## అధిక వేగంతో అదుపు తప్పిన టెంపో ట్రావెలర్

తిరుమల గత నెల రోజుల్లో 4,5 సార్లు వరుస ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో టీటీడీ నివారణ చర్యలు చేపట్టకపోవడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా తిరుమల మొదటి ఘాట్ రోడ్ లో అదుపు తప్పిన ట్రావెలర్ వేగంగా దూసుకెళ్లింది. రుపతి నుంచి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. అందులో ప్రయాణిస్తున్న వ్యక్తులు క్షేమంగా బయటపడడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిబ్బంది ఇప్పటికైనా టీటీడీ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

### టిడ్కో ఫ్లాట్ల ప్రారంభోత్సవం వాయిదాపై మాజీ ఎమ్మెల్యే రావి ఆగ్రహం

గుడివాడ గుడివాలో టిడ్కో ప్లాట్ల ప్రారంభోత్వం వాయిదా పడడంపై మాజీ ఎమ్మెలయే రావి వెంకటేశ్వరరావు మండిపడ్డారు. పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నా కొడాలి నాని, వైసిపి ప్రభుత్వానికి, పేదల ఉసురు తగులుతుంది. నాలుగేళ్లుగా కళ్ళు కాయలు కాసెలా ఎదురుచూస్తున్న పేదలను ఇంత మోసం చేస్తారా. చిటీ పాటల మాదిరి ఫ్లాట్ల ప్రారంభోత్సవాన్ని ఒకటోసారి ,రెండోసారి , మూడోసారి అంటూ వాయిదాలు వేస్తున్నారు. నేనెంత చెబితే జగన్ కు అంతే అంటూ సొల్లు కబుర్లు చెప్పే కొడాలి నాని ఇప్పుడేం సమాధానం చెబుతాడని అన్నారు. టిడిపి హయాంలో 80శాతం పూర్తి చేసిన ఇళ్లను ఇప్పటికీ ఇవ్వలేకపో తున్నారు. అధికారులు మోసపోవద్దు....వ్యవస్థను అనుసరించాలి. చంద్రబాబు కష్టం, వెంకయ్య నాయుడు సహకారంతో ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకుంది. మా కష్టం నాశనం అవుతుందని రోజు మొత్తుకుంటున్న, చివరికి జరిగిందెంటి. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించండి. 9నెలలు ఓపిక పడితే, సీఎం హోదాలో చంద్రబాబు చేతుల మీదుగా ఫ్లాట్లను అప్పగిస్తామని అన్నారు.

### దొంగ ఓట్లతో గెలవాలని వైసిపి వ్యూహం

బొబ్బిలి విజయనగరం జిల్లా బొబ్బిలి లో నియోజకవర్గస్థాయి టీడీపీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. సమావేశంలో పార్టీ నేత, బొబ్బిలి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన మాట్లాడుతూ అధికారం చేజిక్కించుకోవడం కోసం దొంగ ఓట్లతో గెలవాలని వైసిపి వ్యూహం వేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎలాగైనా సరే డబ్బులు వెదజల్లి దొంగ ఓట్లతో అధికారంలోకి రావడానికి వైసిపి అన్ని రకాల ఎత్తు గోడలను వేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గాలకు డబ్బులు చేరిపోయాయని అన్నారు. టిడిపికి చెందిన ఓటర్ల పేర్లను తొలగించడం లేదా వేరే బూతులోకి మార్చడం వారికి చెందిన దొంగ ఓట్లు చేర్చడం వైసీపీకి వెన్నతో పెట్టే విద్య అని బేబీ నాయన అన్నారు రాబోయే తరాల వారికి చంద్రబాబు నాయుడు ని సీఎం చేయడం చారిత్రక అవసరం అన్నారు ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో అద్భుతమని దీనిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విస్తృత చర్చ తీసుకురావాలన్నారు రైతులకు తీరని నష్టం జరిగిందని ఎత్తీ పోతల పథకాలను ముట్టుకోలేదని ఎమ్మెల్యేలకు అడిగే ధైర్యం స్వేచ్ఛ లేదని బేబీ నాయన అన్నారు ఉద్యోగాలు అడిగిన కార్మికులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టారన్నారు. టిడిపి నుంచి పోటీ చేసి ఓడిపోయిన సర్పంచులు చాలా అదృష్టవంతులని గెలిచిన అన్ని రకాల సర్పంచులు నిధులు లేక ఏ పని చేయలేక దిక్కులు చూస్తున్నారన్నారు.

# టీడీపీతో పొత్తా..?

### హైకమాండ్ కు వద్దంటున్న కమలం వినతి

విజయవాడ, జూన్ 9, ఏపీలో బీజేపీ అంటే బాబు, పవన్, జగన్ అని ప్రత్యర్థులు సెటైర్లు వేస్తుంటారు. ఏపీలో ఎవరు గెలిచినా తాము గెలిచినట్టే అని బీజేపీలోని ఓ వర్గం చెప్పుకుంటుంది. బీజేపీ అధిష్ఠానం కూడా ఇద్దరితో సఖ్యతగానే ఉంటోందన్న ప్రచారం జోరుగా ఉంది. ఎన్నికలు వస్తున్న టైంలో టీడీపీ, బీజేపీ మధ్య బంధం బలపడుతోందన్న విశ్లేషణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే ఈ టైంలోనే ఈసారి చంద్రబాబుతో స్నేహం వద్దనే వర్గం బీజేపీలో బలపడుతోందన్న టాక్ నడుస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికలు ఏపీలోని అన్ని పార్టీలకు జీవన్మరణ సమస్య. అందుకే విజయం కోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబుతో స్నేహం మాత్రం వద్దని బీజేపీ స్టేట్ లీడర్లు గట్టిగా చెబుతున్నారట. ఆయన ఉంటే మిగిలిన నాయకులకు, పార్టీలకు ఎదిగేందుకు అవకాశం లేకుండాపోతోందని ఆవేదన చెందుతున్నారట. గత అనుభవాలను తెరపైకి తీసుకొస్తోందా వర్గం. ఇదే విషయాన్ని ఇప్పటికే పార్టీ అధినాయకత్వానికి చేరవేసినట్లుగా చెబుతున్నారు. తెలుగు దేశంతో పొత్తు వ్యవహారంలో భారతీయ జనతా పార్టీకి చెందిన కొందరు నాయకులు నో అనే చెబుతున్నారని టాక్. తెలుగు దేశం పార్టీకి నాయకత్వం వహిస్తున్న చంద్రబాబుపై ప్రజలకు బోర్ కొట్టేసిందనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేస్తున్నారని సమాచారం. దశాబ్దాలుగా రాజకీయాల్లో అనుభవం ఉన్నప్పటికి నేటి తరం ఓటర్లకు కావాల్సిన కొత్తతరం నాయకత్వం కోసం ప్రయత్నలు చేయటం ద్వార పార్టీని బలోపేతం చేసుకోవచ్చనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల థింకింగ్ మారిందనే అభిప్రాయం భారతీయ జనతా పార్టీకి చెందిన రాష్ట్ర నాయకత్వం వ్యక్తం చేస్తోంది. ఇది 2014 ఎన్నికల్లోనే కనిపించిందని అంటున్నారు. రాష్ట్ర విభజన తరువాత అనుభవం ఉన్న నాయకుడు కాబట్టి చంద్రబాబును ఎన్నుకున్నారని అంతా భావించినప్పటికి, ఓటింగ్ శాతం ప్రకారం చూస్తే జగన్‌కు కూడ భారీగానే ఓట్లు నమోదయ్యాయి. అయితే 2019 ఎన్నికలకు వచ్చే సరికి ఎవరూ ఊహించని విధంగా ఓటర్లు తీర్పు వచ్చింది. 151సీట్ల సీఎంగా జగన్ మోహన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. కేవలం ఐదు సంవత్సరాల్లో ఇంత భారీగా మార్పులు రావటానికి కారణం, ఓటర్లలో వచ్చిన నూతన ఒరవడి కారణమని అంటున్నారు. సో ఇప్పుడు కూడా అదే పరిస్థితులు ఉంటాయని బల్ల గుద్ది చెబుతున్నారు. కొత్తతరం ఓటర్లకు అవకాశాలు వచ్చాయి కాబట్టి బీజేపీతోపాటు జనసేనకు అవకాశాలు పుష్కలంగా ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. చంద్రబాబుతో పొత్తులు పెట్టుకొని ఎన్నికలకు వెళ్తే జనసేన బీజేపీకీ కూటమికి పడే ఓట్లు కూడా పడవేమో అనే అనుమానాలు నేతలు వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇదే సందర్భంలో భారతీయ జనతా పార్టీతో పొత్తులో ఉన్న జనసేన అధినేత పవన్ కల్యాణ్ కూడా చంద్రబాబుకు ఎస్ చెప్పేశారు. మూడు పార్టీల కూటమితో ఎన్నికలు ఉంటాయని ఆయన క్లారిటీ ఇచ్చేశారు. దీంతో పవన్ నోటి వెంట నుంచే చంద్రబాబు మాట రావటంతో బీజేపీ నేతలకు మింగుడుపడటం లేదు. పొత్తులో రెండు పార్టీలు ముద్దు–మూడో పార్టీ వద్దు అనే ఆలోచనలో ఉన్న బీజేపీ నేతలు ఢిల్లీకి స్టేట్ పొలిటికల్ పరిస్థితిపై డైలీ రిపోర్ట్ పంపుతున్నారని చెబుతున్నారు. మరి భారతీయ జనతా పార్టీ హై కమాండ్ నిర్ణయం ఎలా ఉంటుంది, ఎన్నికల్లో మూడు పార్టీల వ్యూహాల మాటేంటనే అంశాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.

# జూన్ 12 నుంచి స్కూల్స్..28న అమ్మ ఒడి

విజయవాడ, జూన్ 9, జూన్ 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పున: ప్రారంభమవుతయని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. 2500 రూపాయలతో ఒక్కో విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్ ఇస్తున్నట్లు తెలిపారు. 12 వ తేదీన విద్యార్థులు అందరికీ ఈ కిట్స్ ఇచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పిల్లలకు కావల్సిన అన్ని వసతులు జూన్ 12వ తేదీనే ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. ఇక, పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం కోసూరులో సీఎం చేతుల మీదుగా జగనన్న విద్యాకానుక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మరోవైపు.. ఈ నెల 20న రాష్ట్ర స్థాయి, 17న జిల్లా స్థాయి, 15న నియోజకవర్గ స్థాయి టాపర్లకు ప్రోత్సాహకాలు అందించనున్నట్టు వెల్లడించారు మంత్రి బొత్స సత్యనారాయణ.ఇక ఈ నెల 28న అమ్మ ఒడిని నగదును సీఎం జగన్ విడుదల చేస్తారని చెప్పారు. మొదటి దశలో 12 వేల స్కూళ్లలో డిజిటల్ ఎడ్యుకేషన్‌ను జూన్ 12 నుంచి ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులకు బోధించే ఉత్తమ ఉపాధ్యాయులను విదేశాలకు తీసుకెళ్లి శిక్షణ ఇప్పిస్తామన్నారు. గోరు ముద్ద ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందిస్తున్నామన్నారు. ఫౌండేషన్ నుంచే విద్యార్థి ఎదుగుదలకు చర్యలు తీసుకుంటున్నామని.. నిధుల గురించి ఎక్కడా రాజీపడడం లేదని స్పష్టం చేశారు.ఇక విద్యాశాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖకు పలు ఆదేశాలు జారీ చేశారు సీఎం జగన్. ప్రతి బాలుడు, బాలిక తప్పనిసరిగా స్కూల్లో చేరాలని, 100శాతం జీఈఆర్ సాధించే దిశగా ముందుకు సాగాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి మండలంలో రెండు జూనియర్ కాలేజీలు ఉండేలా చూసుకోవాలని, ఒకటి బాలికలకు, రెండోది కో?ఎడ్యుకేషన్ ఉండాలని సూచించారు. నాడు ? నేడు ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

# వివేకా కేసులో సీబీఐ అప్ డేట్




### అవినాష్ రెడ్డి ఏ-8 నిందితుడని కోర్టులో కౌంటర్ !

హైదరాబాద్, జూన్ 9,మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో .. ఎంపీ అవినాష్ రెడ్డిని నిందితుడిగా చేర్చింది సీబీఐ. ఇప్పటి వరకూ నిందితుడిగా ఎక్కడా చెప్పలేదు. తొలిసారిగా ఆయన తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకిస్తూ దాఖలు చేసిన కౌంటర్ లో అవినాష్ రెడ్డిని ఎనిమిదో నిందితుడిగా చేర్చింది. హత్యకు కుట్ర, సాక్ష్యాల చెరివివేతలో కీలకంగా వ్యవహరించారని సీబీఐ కౌంటర్ లో తెలిపింది. భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇస్తే.. దర్యాప్తు, సాక్షులను తీవ్రంగా ప్రభావితం చేస్తారని సీబీఐ కౌంటర్ లో తెలిపింది. భాస్కర్ రెడ్డి పులివెందులలో చాలా ప్రభావితం చేయగల వ్యక్తి అని ... ఆయనకు బెయిల్ ఇవ్వవొద్దని కోరింది. భాస్కర్ రెడ్డిని అరెస్ట్ చేసినప్పుడు ధర్నాలు, రాస్తారోకోలు చేశారని.. ఆయన బయట ఉంటే.. పులివెందుల సాక్షులు ప్రభావితమైనట్లేనని కౌంటర్ లో సీబీఐ స్పష్టం చేసింది. బెయిల్ ఇచ్చి ఎన్ని షరతులు పెట్టినా ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. విచారణకు సహకరిస్తున్నామని భాస్కర్ రెడ్డి చెబుతున్నారని..కానీ అదంతా అబద్ధమన్నారు. శివశంకర్ రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోపే అవినాష్ రెడ్డి హత్యాస్థలానికి చేరుకున్నారని అంతకు ముందే .. గంగిరెడ్డి, శివంకర్ రెడ్డి , అవినాష్ రెడ్డి మాట్లాడుకున్నారని దస్తగిరి వాంగ్మూలం ఇచ్చారన్నారు. కేసు పెట్టవద్దని.. వివేకా మృతదేహానికి పోస్టుమార్టం వద్దని సీఐ శంకరయ్యకు అవినాష్ , శివశంకర్ రెడ్డి చెప్పారన్నారు. సీబీఐ , కోర్టుకు ఏమీ చెప్పవద్దని దస్తగిరిని ప్రలోభపెట్టారని సీబీఐ తెలిపింది. వివేకా హత్య కేసులో భారీ కుట్ర ఉందని దానిపై దర్యాప్తు చేస్తున్నామని సీబీఐ తెలిపింది. హైకోర్టులో అవినాష్ రెడ్డి బెయిల్ పిటిషన్ ను వ్యతిరేకిస్తూ.. దాఖలు చేసిన కౌంటర్ లో సీబీఐ సీఎం జగన్ ప్రస్తావన తీసుకు వచ్చింది. వైఎస్ వివేకా హత్యకు గురయ్యారని బయట ప్రపంచానికి తెలియక ముందే .. సీఎం జగన్ తెలుసని కౌంటర్ దాఖలు చేసింది. తాజాగా సీబీఐ కోర్టులోనూ చెప్పింది. దీంతో మరోసారి జగన్ ప్రస్తావనను సీబీఐ తెచ్చినట్లయింది. భాస్కర్ రెడ్డి తరపున న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు వాదనలు వినిపించారు. భాస్కర్ రెడ్డి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇదే కేసులో అవినాష్ రెడ్డికి హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్ తీర్పును న్యాయవాది ప్రస్తావించారు. వివేకా హత్య కేసులో ఎలాంటి సంబంధం లేని వ్యక్తిని సీబీఐ అధికారులు ఆరెస్ట్ చేశారని న్యాయవాది ఉమా మహేశ్వర్ రావు అన్నారు. ఆరోపణలు మాత్రమే సీబీఐ పరిగణలోకి తీసుకుందని, భాస్కర్ రెడ్డి సమాజంలో పలుకబడి ఉన్న వ్యక్తి అని, ఒక సీనియర్ సిటిజన్‌ను అక్రమ కేసులో ఇరికించారన్నారు. ఎలాంటి నేర చరిత్ర లేనటువంటి వ్యక్తి భాస్కర్ రెడ్డి అని, ఆయన నేరం చేశారనడానికి ఎక్కడా సరైన సాక్ష్యాలు లేవన్నారు. ఎర్ర గంగిరెడ్డి ఎక్కడ కూడా భాస్కర్ రెడ్డి పేరు ప్రస్థావించలేదని అన్నారు. ఈ కేసు విషయంలో ఇంప్లీడ్ అయ్యేందుకు గతంలో వైఎస్ సునీత పిటిషన్ దాఖలు చేశారు. సునీత ఇంప్లీడ్ పిటిషన్ ను న్యాయమూర్తి అంగీకరించారు. అయితే లిఖిత పూర్వక వాదనలు సమర్పించాలన్నారు. తదుపరి విచారణను తొమ్మిదో తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు.

# అంబటి రాయుడు పొలిటికల్ ఇన్నింగ్స్



విజయవాడ, జూన్ 9, క్రికెట్ కెరీర్ కు గుడ్ బై చెప్పిన క్రికెటర్ అంబటి రాయుడు తాడేపల్లిలో క్యాంప్ ఆఫీసులో సీఎం జగన్ తో సమావేశం అయ్యారు. ఆయన ఇటీవలి కాలంలో సీఎం జగన్ ను ప్రశంసిస్తూ వరుసగా ట్వీట్లు చేస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చే ఆసక్తి ఉందని కొన్ని మీడియా సంస్థలకు చెప్పారు. అలాగే క్రికెట్ అకాడెమీ కూడా పెట్టాలనుకుంటున్నట్లుగా చెబుతున్నారు. ఈ క్రమంలో సీఎం జగన్ తో భేటీ చర్చనీయాంశమవుతోంది. గుంటూరులో పుట్టిన అంబటి రాయుడు రాజకీయాల్లోకి రావాలని చాన్నాళ్ల నుంచి ఆలోచిస్తున్నారు. ప్రజలకు సేవ చేసేందుకు ఇదే ఉత్తమ మార్గం అనుకుంటున్నానని కొందరిని కలిసిన తర్వాత తుది నిర్ణయం చెబుతానని గతంలో ప్రకటించారు. సీఎం జగన్ తో రెండో సారి భేటీ కావడంతో ఆయన వైసీపీలో చేరడం ఖాయమని చెప్పుకుంటున్నారు. హైదరాబాద్‌లో క్రికెటర్ కెరీర్ స్టార్ట్ చేసినప్పటికీ తెలంగాణలో కాకుండా ఏపీలోనే పొలిటికల్ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఏపీలో బలమైన కాపు వర్గానికి చెందిన రాయుడు తన సొంత జిల్లా అయిన గుంటూరు నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. పొన్నూరు నుంచి అసెంబ్లీకి పోటీ చేయవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం పొన్నూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా వైసీపీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు కిలారి రోశయ్య ఉన్నారు. ఆయనకు టిక్కెట్ నిరాకరిస్తే ఇబ్బంది ఎదురవుతుందనుకుంటే నర్సరావుపేట ఎంపీ టిక్కెట్ కు పరిశీలించవచ్చని చెబుతున్నారు. అంబటి రాయుడు ఐపీఎల్ లో చెన్నై టీమ్ కు ఆడారు. చెన్నై టీమ్

ఓనర్ శ్రీనివాసన్ కు సీఎం జగన్ తో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంలో రాయుడు వైసీపీలో చేరిక కోసం ఉన్నత స్థాయిలో ప్రయత్నాలు జరిగినట్లుగా భావిస్తున్నా?. అంబటి రాయుడు ఈ పేరు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. మన దేశంలో సినిమా, క్రికెట్ స్టార్లకు ఉన్నంత క్రెజ్ ఎవరికీ ఉండదు. ఇక లోకల్ టాలెంటెడ్ ప్లేయర్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న అంబటి రాయుడు.. అనుకున్న విధంగా అంతర్జాతీయ స్థాయిలో రాణించలేకపోయాడు. కెరీర్‌లో వేసిన అనేక తప్పటడుగులు..రిటైర్మెంట్ల ప్రకటనలు.. వివాదాలు ఇలా అనేక మజిలీల తర్వాత ఇప్పుడు ఆయన చూపు పొలిటికల్ కెరీర్ వైపు పడింది. ఐపీఎల్ అవగానే రిటైర్మెంట్ ప్రకటించారు. ఇప్పుడు జగన్ తో భేటీలో తన రాజకయ భవిష్యత్ పై ఓ క్లారిటీకి రానున్నారు. ప్రతి క్రికెటర్ రిటైరైన తర్వాత ఓ అకాడమీ పెట్టాలని అనుకుంటారు. అంబటి రాయుడు కూడా అలాగే అనుకుంటున్నారన్న ప్రచారం ఉంది. విశాఖలో స్థలం కేటాయిస్తే.. అక్కడే మంచి సౌకర్యాలతో క్రికెట్ అకాడమీ పెట్టే ఆలోచనను కూడా సీఎం జగన్ ముందు ఉంచారని అంటున్నారు. ఈ అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికైతే అంబటి రాయుడు.. సీఎం జగన్ ను ట్విట్టర్‌లో పొగుడుతున్నారు కానీ.. నేరుగా వైసీపీ చేరుతున్నానని ఎక్కడా ప్రకటించలేదు.

# మార్కులు ఇవ్వని తెలంగాణ

### ఏపీ ఎంసెట్ ఫలితాలలో జాప్యం

విజయవాడ, జూన్ 9, ఏపీ ప్రభుత్వం నిర్వహించిన ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ప్రవేశ పరీక్షకు హాజరైన తెలంగాణ విద్యార్థుల ఇంటర్ మార్కుల వివరాలు అందకపోవడంతో మొత్తం ఫలితాల విడుదలకు ఆటంకంగా మారింది.ఆంధ్రప్రదేశ్ ఈఏపీ సెట్?2023 ఫలితాల విడుదలకు తెలంగాణ విద్యార్థుల రూపంలో ఆటంకం ఎదురైంది. తెలంగాణ ఇంటర్ బోర్డు అధికారులు ఏ కారణంతో జాప్యం చేస్తున్నారో నిర్దిష్టంగా తెలియకపోయినా వారి నిర్లక్ష్యం కారణంగా ఏపీలో ఈఏపీ సెట్ ఫలితాల విడుదలకు జాప్యం జరుగుతోంది.తెలంగాణలో ఎంసెట్ ఫలితాలు విడుదలై పది రోజులు దాటిపోయింది. ఏపీలో ఈఏపీ సెట్ విద్యార్థుల ఫలితాలు సిద్ధంచేసిన ఉన్నత విద్యామండలి తెలంగాణ ఇంటర్ మార్కుల వివరాల కోసం ఎదురుచూస్తోంది. ఏపీలో గత రెండేళ్లుగా రాష్ట్రంలో ఈఏపీసెట్ ఫలితాలకు ఇంటర్ మార్కుల వెయిటేజీ ఇవ్వలేదు.కొవిడ్ వల్ల పరీక్షలు నిర్వహించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఏడాది మాత్రం పరీక్షలు నిర్వహిస్తున్నందున పాత విధానాన్ని పునరుద్ధరించి, ఈఏపీసెట్‌లో ఇంటర్ మార్కులకు 25 శాతం వెయిటేజీ ఇస్తున్నారు. ఈఏపీసెట్‌లో వచ్చే మార్కులు, ఇంటర్‌లో వచ్చిన మార్కులను నార్మలైజేషన్ చేసి తుది మార్కులు, ర్యాంకులు ప్రకటిస్తారు.ఏపీ ఇంటర్ బోర్డు నుంచి ఇంటర్ మార్కులు తీసుకుని, ఏపీ విద్యార్థుల వరకు ఫలితాల నార్మలైజేషన్ ప్రక్రియను దాదాపుగా పూర్తిచేశారు.మరోవైపు ఏపీ ఈఏపీ సెట్ పరీక్షకు ఈ ఏడాది 18 వేల మంది తెలంగాణ విద్యార్థులు హాజరయ్యారు. దీంతో వారి ఇంటర్ మార్కుల వివరాలు కూడా వస్తే తప్ప నార్మలైజేషన్ ప్రక్రియ పూర్తి చేయలేని పరిస్థితి నెలకొంది.గత వారం రోజులుగా ఏపీ ఉన్నత విద్యామండలి తెలంగాణ విద్యార్థుల మార్కుల వివరాలు ఇవ్వాలని తెలంగాణ ఇంటర్ అధికారులను కోరుతున్నా ఇదిగో అదిగో అంటూ జాప్యం చేస్తున్నారు. దీంతో ఆ 18వేల మంది విద్యార్థుల కోసం మొత్తం ఏపీ ఈఏపీ సెట్ ఫలితాలు విడుదలలో జాప్యం జరుగుతోంది.తెలంగాణ ప్రభుత్వం ఎంసెట్ పరీక్షకు ఇంటర్ మార్కుల వెయిటేజీ రద్దు చేసింది. విద్యార్దులపై ఒత్తిడి లేకుండా చేయడంతో పాటు, కార్పొరేట్, ప్రభుత్వ కాలేజీల మధ్య హేతుబద్ధమైన పోటీ కోసం వెయిటేజీ రద్దు చేస్తూ కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎంసెట్ ర్యాంకుల్లో కార్పొరేట్ కాలేజీల్లో చదివిన విద్యార్దులకే ర్యాంకులు వస్తుండటంతో ఈ ఏఢాది నుంచి ఇంటర్ వెయిటేజీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మే 25నే తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాలు కూడా విడుదల చేసింది.తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాల్లో ఏపీ విద్యార్థులే మెజార్టీ ర్యాంకులు సాధించుకున్నారు. తెలంగాణలో ఇంటర్ వెయిటేజీ రద్దు చేసినపుడు ఏపీ వారికి ఎందుకు ఇవ్వాలనే ఉద్దేశంతో తెలంగాణ అధికారులు తాత్సారం చేస్తున్నారని ఏపీ ఉన్నత విద్యా మండలి అనుమానిస్తోంది.మరోవైపు ఇంటర్ మార్కులకు వెయిటేజీ లేకపోతే ఈఏపీసెట్ ఫలితాలు విడుదల చాలా సులభం అవుతుంది. అన్నీ ఆబ్జెక్టివ్ ప్రశ్నలే కావడంతో మూల్యాంకనం చాలా వేగంగా పూర్తయింది. మరోవైపు ఇంటర్ మార్కులకు కూడా వెయిటేజీ ఇవ్వాల్సిందేనని ప్రభుత్వం పట్టుబట్టింది.ఈఏపీసెట్ ఫలితాలు విడుదలయ్యాక ఇంజనీరింగ్ ప్రవేశాలకు షెడ్యూలు విడుదల చేస్తారు. ఇప్పటికే తెలంగాణలో ఫలితాలు వెలువడటంతో మంచి ర్యాంకింగ్ ఉన్న కాలేజీల్లో అడ్మిషన్లకు విద్యార్థులు మొగ్గు చూపుతున్నారు. తెలంగాణ ఎంసెట్‌తో పాటు వీఐటీ, ఎస్ఆర్ఎం, కె?ఎల్‌యు లాంటి డీమ్డ్ వర్శిటీల్లో ప్రవేశ పరీక్షలూ విద్యార్థులు రాశారు.

# ఉద్యోగులు... దారికి వచ్చినట్టేనా

విజయవాడ, జూన్ 9, జగన్ గూగ్లీ వికెట్ పడగొడుతుందా? ప్రభుత్వ ఉద్యోగుల ఓట్లే లక్ష్యంగా బుధవారం జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాలు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేసేలా సాగుతున్నాయి . సీపీఎస్ స్థానంలో గ్యారెంటీడ్ పెన్షన్ స్కీం, కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసు క్రమబద్ధీకరణ, పీఆర్సీ బకాయిలు విడతల వారీగా విడుదల,12వ వేతన సవరణ నియామకం, డీఏల బకాయిల విడుదలపై హామీలు... ఇలా గత నాలుగేళ్లుగా పెండిరగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇప్పటికే జగన్ ప్రభుత్వంపై గుర్రుగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఎంతవరకు పాజిటివ్‌గా స్పందిస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. నాడు జగన్ వెంటే 2019లో జగన్ ప్రభుత్వ అఖండ విజయంలో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కూడా విస్మరించలేనిది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉద్యోగులకు అనుకూలంగా ఉండేవి. రాజశేఖరరెడ్డి కూడా ఎప్పుడూ తన ప్రభుత్వాన్ని ఎంప్లాయీ ఫ్రెండ్లీగా పేర్కొనేవారు. జగన్‌పై కూడా అధిక శాతం మంది ఉద్యోగులకు సదభిప్రాయమే ఉండేది. తాను ముఖ్యమంత్రి కాగానే మాటిచ్చినట్లుగా మధ్యంతర భృతిని 27 శాతానికి పెంచారు జగన్. ఆ తర్వాత ప్రభుత్వానికి, ఉద్యోగులకు మధ్య గ్యాప్ ఏర్పడిరది. తమ ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఉద్యోగ సంఘ నాయకులు ఆరోపణలు మొదలు పెట్టారు. ఈ వివాదం 2022లో ఇచ్చిన పీఆర్సీతో మరింత ముదిరింది. మధ్యంతర భృతి కంటే ఫిట్‌మెంట్ తగ్గించి, బలవంతంగా వేతన సవరణ అమలు చేశారు.

# విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి భారతదేశము నా మాతృభూమి అనే జాతీయ ప్రతిజ్ఞ రచించిన మహనీయుడు

భారతదేశంలోని విద్యార్థుల్లోనూ దేశభక్తిని పెంపొందించడానికి భారతదేశము నా మాతృభూమి అనే భారత జాతీయ ప్రతిజ్ఞ రచించిన రచయిత, బహుభాషావేత్త పైడిమర్రి వెంకటసుబ్బారావు. ఈయన 1916, జూన్ 10న పైడిమర్రి రాంబాయమ్మ, వెంకవూటామయ్య దంపతులకు నల్లగొండ కేంద్రానికి అతి సమీపంలో ఉండే అన్నెపర్తిలో జన్మించారు. విద్యాభ్యాసం మొత్తం అన్నెపర్తి, నల్లగొండలోనే సాగింది. తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో నిష్ణాతులు. హైదరాబాద్ రాష్ట్రంలోనే ట్రెజరీ విభాగంలో ప్రభుత్వోద్యోగం సంపాదించారు. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డాక ఖమ్మం, నిజామాబాద్, నెల్లూరు, విశాఖపట్నం, నల్లగొండ జిల్లాల్లో పనిచేశారు.ఆయన 1962 లో విశాఖపట్నం ట్రెజరీ అధికారిగా ఉన్నపుడు ఈ ప్రతిజ్ఞ తయారు చేశాడు. భారత్-చైనా యుద్ధం జరుగుతున్న సమయమది. ఆ యుద్ధం పూర్తయిన తర్వాత చైనా ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. తమ దేశ ప్రజల్లో ప్రాథమిక దశ నుంచే దేశభక్తి భావం నూరిపోయాలని..! ఆ మేరకు ప్రత్యేకంగా కొన్ని దేశభక్తి గేయాలను రాయించి, పాఠశాల విద్యార్థులతో చదివించడం మొదలుపెట్టింది. అప్పటికే విదేశీ భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి ఈ విషయం గుర్తించాడు. మన దేశ విద్యార్థుల్లోనూ దేశభక్తిని పెంపొందించడానికి గేయాలుంటే బాగుంటుందని భావించాడు. పలు రచనలు చేసిన అనుభవంతో ఆ ఆలోచనకు రూపమివ్వడం మొదలుపెట్టాడు. ప్రతిజ్ఞకు పదాలు కూర్చాడు. విశాఖ సాహితీ మిత్రుడు తెన్నేటి విశ్వనాథంతో చర్చించాడు. 'వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలము' అన్న వాక్యాన్ని అదనంగా చేర్చాడు. అంతాబాగానే ఉంది కానీ, దాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి.. పాఠ్యపుస్తకాల్లో చేర్చడం ఎలా అని ఆలోచించారు. అది కాసు బ్రహ్మానందడ్డి ప్రభుత్వం. అప్పటి విద్యాశాఖ మంత్రి విజయనగరం రాజాగా పేరుగాంచిన పీవీజీ రాజు. ఆయన సాహితీవేత్త కావడం వారికి కలిసొచ్చింది. తేన్నేటి సాయంతో ప్రతిజ్ఞను పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లాడు. దాని విలువను, అవసరాన్ని వివరించి ఓ ప్రతిని అందజేశారు. 1964లో బెంగుళూరులో ప్రముఖ న్యాయనిపుణుడు మహ్మద్

## పైడిమర్రి వెంకటసుబ్బారావు

## -నేడు ఆయన జయంతి

కరీం చాగ్లా అధ్యక్షతన కేంద్రీయ విద్యా సలహామండలి సమావేశం జరిపినపుడు జాతీయ ప్రతిజ్ఞగా స్వీకరించారు. తరువాత దీన్ని అన్ని భాషల్లోకి అనువాదం చేయించి 1965 జనవరి 26 నుంచి దేశమంతటా చదువుతున్నారు. పైడిమర్రి రాసిన ప్రతిజ్ఞలో కాలానుగుణంగా కొన్ని స్వల్ప మార్పులు మాత్రం జరిగాయి. గ్రాంథికంలో కొన్ని పదాల స్థానంలో వాడుక భాష వాడారు. ఇతర భాషల్లోకి అనువదించి 1963 నుంచి దేశ ప్రతిజ్ఞగా అమలులోకి వచ్చింది. ఉద్యోగ విరమణ అనంతరం 1988 ఆగష్టు 13 న ఆయన అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. పాఠ్య పుస్తకాలలో ప్రచురిస్తున్న ప్రతిజ్ఞకు పైడిమర్రి వెంకటసుబ్బారావు పేరును ముద్రించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక 2014 నవంబరు 27న రాష్ట్రపతికి, ప్రధానమంత్రికి, రాష్ట్ర గవర్నర్‌కు తెలంగాణ సీఎం కెసీఆర్ కు విజ్ఞప్తి చేయగా, 2015-16 విద్యాసంవత్సరం నుంచి కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో అన్ని భాషల్లో అన్ని ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలో జాతీయ ప్రతిజ్ఞతో పాటు రచయిత పైడిమర్రి వెంకట సుబ్బారావు పేరును ముద్రిస్తున్నారు. అంతేకాకుండా తెలంగాణ ప్రభుత్వం 5వ తరగతి తెలుగు పుస్తకం అట్ట వెనుక భాగం లోపలి పేజీలో పైడిమర్రి వెంకట సుబ్బారావు జీవిత చరిత్రను ముద్రించి విశేష ప్రాచుర్యం కల్పించి గౌరవించింది. ఆయన రచించిన భారత జాతీయ ప్రతిజ్ఞ మరోసారి మనము చదువుదాము.....భారతదేశం నా మాతృభూమి. భారతీయులందరూ నా సహోదరులు. నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను. సుసంపన్నమైన, బహువిధమైన నాదేశ వారసత్వసంపద నాకు గర్వకారణం. దీనికి అర్హత పొందడానికి సర్వదా నేను కృషి చేస్తాను. నా తల్లిదండ్రుల్ని, ఉపాధ్యాయుల్ని, పెద్దలందర్నీ గౌరవిస్తాను. ప్రతివారితోను మర్యాదగా నడచుకొంటాను. నా దేశం పట్ల, నా ప్రజల పట్ల సేవానిరతితో ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను. వారి శ్రేయోభివృద్ధులే నా ఆనందానికి మూలం.

# వారానికి మూడు రోజులు ఆఫీస్‌కు రాకుంటే చర్యలు : ఉద్యోగులకు గూగుల్ వార్నింగ్



న్యూఢిల్లీ : హైబ్రిడ్ వర్క్ మోడల్‌ను అనుసరించని ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవని సెర్చింజన్ దిగ్గజం గూగుల్ విస్పష్ట సంకేతాలు పంపింది. వారానికి కనీసం మూడు రోజుల పాటు కార్యాలయాల నుంచి పనిచేయాలని, రిటన్ టూ ఆఫీస్ పాలసీకి విరుద్ధంగా వ్యవహరించే ఉద్యోగులు పేలవమైన పెర్ఫామెన్స్ రివ్యూ పొందుతారని హెచ్చరించింది. పెర్ఫామెన్స్ రివ్యూ సందర్భంగా ఉద్యోగుల హాజరును తనిఖీ చేస్తామని తేల్చిచెప్పింది. గూగుల్ కార్యాలయాలకు ఉద్యోగులు విధిగా రావాలని, రిమోట్ వర్కర్లు హైబ్రిడ్ వర్క్ షెడ్యూల్ అనుసరించాలని, బృందంగా పనిచేస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని గూగుల్ చీఫ్ పీపుల్ ఆఫీసర్ ఫియాన సిసోని పేర్కొన్నారు. అమెరికాలో బ్యాడ్జ్ డేటా ఆధారంగా కార్యాలయాలకు ఉద్యోగుల హాజరును గూగుల్ పర్యవేక్షించనుండగా, ఇతర దేశాల్లోనూ ఈ దిశగా సెర్చింజన్ దిగ్గజం కసరత్తు సాగిస్తోంది. హైబ్రిడ్ మోడల్ పాలసీని వరుసగా ఉల్లంఘిస్తున్న ఉద్యోగులతో హెచ్ఆర్ వర్గాలు మాట్లాడి తదుపరి చర్యలకు సిద్ధం కానున్నాయి. మైక్రోసాఫ్ట్, ఓపెన్‌ఏఐ వంటి ప్రత్యర్ధుల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో పోటీ ఎదురవుతున్న సమయంలో వర్క్ ఫ్రం ఆఫీస్ పాలసీకి కట్టుబడాలని ఉద్యోగులపై గూగుల్ ఒత్తిడి పెంచుతుండటం గమనార్హం.

# అర్ధరాత్రి బీజేపీ నేత అరెస్టు

మేడ్చల్ మల్కాజిగిరి లో గురువారం అర్ధరాత్రి అల్వాల్ పోలీసులు హల్చల్ చేసారు. బిజెపి యువ మోర్చా నాయకుడు పక శివ ఇంటికి అర్ధరాత్రి చేరుకున్న అల్వాల్ పోలీసులు, శివను అరెస్ట్ చేయడానికి పోలీసులు ప్రయత్నం చేసారు. మల్కాజిగిరిలో జరగనున్న టీం సాయి ఆధ్వర్యంలో నిర్వహించే స్పోర్ట్స్ ఉత్సవ్ ఆపే ప్రయత్నం అని టీం సాయి సభ్యులు చెబుతున్నారు. పోలీసులు తీరును బీజేవైఎం జాతీయ కోశాధికారి పి.ఎం సాయి ప్రసాద్ మరియు స్థానిక యువ మోర్చా నాయకులు ఖండించారు.

# కేధార్ నాథ్ లో సిద్దిపేట వాసి అన్నదాన కార్యక్రమం

సిద్దిపేట సిద్దిపేటకు చెందిన చికోటి మధుసూదన్ కేదార్నాథ్లో అన్నదాన సత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేదార్నాథ్ భక్తులు అనేక రాష్ట్రాల నుండి వచ్చిన వారికి మన తెలంగాణ వారు రోజుకి 6000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కమిటీ చైర్మన్ చిక్కటి మధుసూదన్ మాట్లాడుతూ ఎంతమంది భక్తులు వచ్చినా వారికి భోజనం ఏర్పాటు చేస్తానని ఆయన ఆయన చెప్పడం జరిగింది భక్తులు ఎంతోమంది ఈ భోజనం చేసిన వారు చాలా బాగుందని వారు చెప్పారు.

# వాటర్ ట్యాంకర్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్.. 25 మంది ప్రయాణికులకు గాయాలు



నల్లగొండ : నల్లగొండ జిల్లాలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆర్టీసీ ప్రయాణికులుగాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి తీవ్రంగాఉంది. వివరాలు ఇలా ఉన్నాయి. కోదాడ డిపోనకు చెందిన ఆర్టీసీ బస్ హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తుంది. నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామశివారులో జాతీయ రహదారిపై ఉన్న మొక్కలకు నీళ్లు పోస్తున్న ట్యాంకర్‌ను అతివేగంగా వచ్చిన బస్సు ఢీ కొట్టింది. దీంతో బస్సులో ఉన్న 25 మందికి గాయాలు కాగా వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డ ప్రయాణికులను కామినేని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శరద్ పవార్‌కు హత్య బెదిరింపులు.. పోలీసులను ఆశ్రయించిన సుప్రియా సూలే

హైదరాబాద్, జూన్ 9, (న్యూస్ పల్స్) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధినేత శరద్ పవార్ కు బెదిరింపులు వచ్చాయి. పవార్‌ను చంపేస్తామంటూ ) కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించారు. వెంటనే అప్రమత్తమైన పవార్ కుమార్తె, ఎంపీ సుప్రియా సూలే నేతృత్వంలోని పార్టీ నేతలు ముంబై పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. బెదిరింపులు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సుప్రియా సూలే మాట్లాడుతూ.. 'పవార్ సాహెబ్ కోసం నా వాట్సాప్‌కు మెసేజ్ వచ్చింది. అది బెదిరింపు సందేశం. ఓ వెబ్‌సైట్ ద్వారా నా తండ్రి పవార్‌ను బెదిరించారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించాను. ముంబై పోలీసు కమిషనర్‌ను కలిసి ఈ విషయాన్ని తెలియజేశాను. ఘటనపై ఫిర్యాదు చేసి చర్యలు తీసుకోవాలని కోరాను. శరద్ పవార్‌కు ఏదైనా జరిగితే రాష్ట్ర హోం మంత్రి బాధ్యత వహించాలి. ఈ కేసులో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర హోం మంత్రి జోక్యం చేసుకోవాలి' అని ఆమె డిమాండ్ చేశారు.

# ఈనెల 25న ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ



హైదరాబాద్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని హస్తం పార్టీ ఇచ్చినా.. కొట్లాడి తెచ్చింది మాత్రం నేనేనంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ బహిరంగంగానే ప్రకటించారు. అలా ఆయన తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం తెచ్చిన క్రెడిట్ కొట్టేసి.. వరుస ఎన్నికల్లో విజయం సాధించి అధికారంలో కొనసాగుతున్నారు. ఇప్పుడు ముచ్చటగా మూడోసారి కూడా ముఖ్యమంత్రి పీఠం అధిష్ఠించడానికి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే తెలంగాణలో కేసీఆర్ రాజకీయానికి సంపూర్ణంగా చెక్ పెట్టేందుకు ఢిల్లీ నుంచి తెలంగాణ గల్లీలోని హస్తం పార్టీ నేతల వరకు అంతా ప్రణాళికబద్ధంగా పావులు కదుపుతున్నారు. ఆ క్రమంలో ఈ నెల 25వ తేదీన ఖమ్మం నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కాంగ్రెస్ సన్నాహాలు చేపట్టింది. అదీకాక ఇదే ఉమ్మడి జిల్లాలోని మధిర శాసనసభ్యుడు మల్లు భట్టి విక్రమార్క.. పీపుల్స్ మార్చ్ పేరుతో చేపట్టిన పాదయాత్ర ముగియనుంది. ఈ సందర్భంగా ఈ సభను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సభకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీలు వస్తారని అంటున్నారు. రాహుల్ వచ్చినా రాకున్నా ప్రియాంకా గాంధీ మాత్రం పక్కాగా ఈ సభకు వచ్చే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ శ్రేణులు గట్టిగా చెబుతున్నాయి. ఎందుకంటే.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అక్కడి ఓటర్లు స్పష్టమైన మెజార్టీ కట్టబెట్టారు.

అదే విధంగా ఈ ఏడాది చివరిలో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ప్రియాంకా గాంధీ సుడిగాలి పర్యటనలు చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అందులోభాగంగా మధ్యప్రదేశ్‌లోని జబల్ పూర్‌లో ఈ నెల 12వ తేదీన ఆమె ప్రచార ఘట్టానికి శ్రీకారం చుట్టున్నారని... ఆ

## -హాజరుకానున్న ప్రియాంక గాంధీ

## -ప్రణాళికబద్ధంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్ అధిష్టానం

క్రమంలో ఖమ్మం వేదికగా జరిగే సభలో పాల్గొంటారని సమాచారం. మరోవైపు ఇదే వేదికపైన .. అదే జిల్లాకు చెందిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొల్హాపూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావులు హస్తం గూటికి చేరనున్నారని తెలుస్తోంది. ఇంకోవైపు జూన్ 11 లేదా 12వ తేదీన ఢిల్లీలోని హస్తం పార్టీ అధిష్టానంతో తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు భేటీ అయి.. రాష్ట్రంలో పార్టీ విజయం కోసం అమలు చేయాల్సిన అంశాలు.. అలాగే ప్రజల్లోకి ఏ ఏ అంశాలు బలంగా తీసుకు వెళ్లాలి తదితర అంశాలతోపాటు పలు కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు తెలంగాణలో ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది. అలాగే ప్రియాంక గాంధీ సైతం.. తెలంగాణలో పాదయాత్ర నిర్వహించే అవకాశం ఉందనే చర్చ సైతం జరుగుతోంది. ఇక తెలంగాణలో పీసీసీ పగ్గాలు రేవంత్ రెడ్డి చేపట్టిన తర్వాత.. పార్టీ ప్రజల్లోకి బలంగా వెళ్తుందని.. అందుకు ఆయన చేపడుతోన్న సభలు, బహిరంగసభకు భారీగా ప్రజలు పోటెత్తుతోన్న సంగతి తెలిసిందే. అయితే రానున్న తెలంగాణ ఎన్నికలు మాత్రం చాలా రసవత్తరంగా మారనున్నాయనేది సుస్పష్టమని తెలంగాణలోని పొలిటికల్ సర్కిల్‌లో చర్చ అయితే ఇప్పటికే ఊపందుకొంది. ఎందుకంటే వచ్చే ఎన్నికల్లో కూడా వరుసగా గెలిచి.. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి పీఠం అధిష్టించాలని కారు పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ భావిస్తున్నారు. అయితే కేసీఆర్ పాలనకు చెక్ పెట్టి దక్షిణాదిలో.. అదీ తెలంగాణలో పాగా వేసి... తమ సత్తా చాటుకోవాలని బీజేపీలోని కాషాయం పార్టీ నేతలు... తమ వ్యూహాలకు పదును పెడుతూ.. ఈ రాష్ట్రంలో గెలుపు కోసం తమ వంతు ప్రయత్నాలకు ఇప్పటికే శ్రీకారం చుట్టారు. అయితే రాష్ట్ర విభజనతో ఆంధ్రాలో పార్టీ పరిస్థితి పాతాళంలోకి పడిపోతోందని తెలిసినా.. తెలంగాణలో మాత్రం అధికారం నిలుపుకుంటామని.. హస్తం పార్టీ అధిష్టానం కలలు కన్నది. కానీ ఆ కలలను... నాటి టీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కల్లలు చేశారు. దీంతో తమ పార్టీ అధిష్టానం కన్న కలను సాకారం చేసేందుకు తమ వంతు ప్రయత్నాన్ని అయితే హస్తం పార్టీ నేతలు శ్రీకారం చుట్టారు. మరోవైపు రాష్ట్ర విభజన సమయంలో జరిగిన ఎన్నికల్లో సైతం సత్తా చాటిన తెలుగుదేశం.. 2019 ఎన్నికల్లో మాత్రం అంతగా సత్తా చాట లేకపోయింది. అయితే టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పార్టీగా అవతరించిన తర్వాత.. తెలంగాణలో టీడీపీ సైతం సూపర్ స్పీడ్‌తో సైకిల్ సవారీ చేస్తుంది. ఆ క్రమంలో 2022 డిసెంబర్‌లో తెలంగాణ టీడీపీ ఆధ్వర్యంలో ఖమ్మం వేదికగా నిర్వహించిన శంఖారావ సూపర్ సక్సెస్ అయింది. ఆ తర్వాత అంటే 2023, జనవరిలో కారు పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ సైతం ఖమ్మంలో భారీ సభ చేపట్టి గ్రాండ్ సక్సెస్ అయ్యారు. అయితే మరికొద్ది రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సైతం ఖమ్మం వేదికగా సభ నిర్వహించి.. సత్తా చాటనుంది. మరి అలాంటి వేళ.. కాషాయం పార్టీ నేతలు సైతం....ఖమ్మం వేదికగా.. సభ నిర్వహించినా నిర్వహించవచ్చుననే అభిప్రాయం సైతం పొలిటికల్ సర్కిల్‌లో ఓ టాక్ అయితే హల్ చల్ చేస్తోంది. అన్ని పార్టీలు ఇలా ఖమ్మం వేదికగా.. బహిరంగ సభలు నిర్వహించినా.. ఓటర్లు మాత్రం ఒకే ఒక్క పార్టీకే మేజార్టీ స్థానాలు కట్టబెతారనేది సుస్పష్టం.

# 13 ఏళ్ల అమ్మాయిని రేప్ చేసిన భోజ్‌పురి సింగర్ అరెస్టు

గురుగ్రామ్: ఓ మైనర్ అమ్మాయిని అత్యాచారం చేసి ఆమె ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసిన కేసులో భోజ్‌పురి గాయకుడిని అరెస్టు చేశారు. నిందితుడిని బీహార్‌కు చెందిన 21 ఏళ్ల అభిషేక్‌గా గుర్తించారు. అతన్ని బాబుల్ బిహారీ అని కూడా పిలుస్తారు. అతని యూట్యూబ్ ఛానల్‌లో 27వేల మంది ఫాలోవర్లు ఉన్నారు. రెండేళ్ల క్రితం రాజీవ్ నగర్ ఏరియాలో ఉన్న అతను.. ఓ 13 ఏళ్ల అమ్మాయిని మోసం చేశాడు. ముందుగా ఆమెతో స్నేహం చేసి ఆ తర్వాత ఓ హోటల్ గదికి తీసుకువెళ్లి రేప్ చేశాడు. ఇటీవల ఆ సింగర్ తన వద్ద ఉన్న మైనర్ ఫోటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశాడు. ఆ ఫోటోలను చూసిన అమ్మాయి పేరెంట్స్ షాక్ అయ్యారు. ఆ తర్వాత ఆ అమ్మాయిని అడిగి తెలుసుకున్నారు. సింగర్ అనుచితంగా ప్రవర్తించినట్లు తెలుసుకున్న ఆ అమ్మాయి పేరెంట్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోక్సో ప్రకారం కేసు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు అయిన కొన్ని క్షణాలకే అతన్ని అరెస్టు చేశారు.



# ట్రంప్‌పై నేరాభియోగం.. న్యాయవ్యవస్థను తప్పుపట్టిన ఎలన్ మస్క్

వాషింగ్టన్: రహస్య పత్రాలు కలిగి ఉన్న కేసులో .. అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై నేరాభియోగాలు నమోదు అయిన విషయం తెలిసిందే. ఆ కేసులో మంగళవారం మియామి కోర్టు ముందు ట్రంప్ హాజరుకానున్నారు. అయితే అమెరికా న్యాయ వ్యవస్థ తీరును ఎలన్ మస్క్ ప్రశ్నించారు. ఇతర నాయకుల్ని వదిలేసి కేవలం ట్రంప్‌ను విచారించేందుకు న్యాయ వ్యవస్థ అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నట్లు మస్క్ తన ట్విట్టర్‌లో ఆరోపంచారు. రిపబ్లికన్ పార్టీకి అనుకూలంగా ఉండే టెస్లా, స్పేస్ఎక్స్, ట్విట్టర్ సంస్థల ఓనర్ మస్క్.. మాజీ అధ్యక్షుడు ట్రంప్‌ను చట్టపరమైన సంస్థలు రాజకీయంగా టార్గెట్ చేసినట్లు ఆరోపించారు. న్యాయ వ్యవస్థ వ్యవహరిస్తున్న తీరు విభిన్నంగా ఉందని, ఇలాగే వ్యవహరిస్తే ఆ వ్యవస్థపై నమ్మకం పోతుందని మస్క్ తన ట్వీట్‌లో తెలిపారు. గత ఏడాది ట్విట్టర్‌ను టేకోవర్ చేసుకున్న మస్క్.. కొన్ని రోజులకే వివాదాస్పద ట్రంప్ అకౌంట్‌ను పునరుద్ధరించిన విషయం తెలిసిందే.



# గిల్ నేర్చుకుంటున్నాడు.. కానీ పుజారాకు ఏమైంది: రవిశాస్త్రి



ఓవల్ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియా పట్టు కోల్పోయిన సంగతి తెలిసిందే. తొలి రోజు ఆస్ట్రేలియా బ్యాటర్లను కట్టడి చేయడంలో బౌలర్లు విఫలం కాగా..రెండో రోజు బ్యాటర్లు చేతులెత్తేశారు. కెప్టెన్ రోహిత్ శర్మతోపాటు శుభ్‌మన్ గిల్, పుజారా, కోహ్లి వరుసగా పెవిలియన్ కు క్యూ కట్టారు.రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత తమ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 151 పరుగులు చేసింది. ఇక ఇది ఇలా ఉండగా.. ఈ మ్యాచ్‌లో వెటరన్ ఆటగాడు చతేశ్వర్ పుజారా ఔటైన తీరుపై భారత మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి విమర్శల వర్షం కురిపించాడు. చెత్త షాట్ సెలెక్షన్ వల్లే పుజారా క్లీన్ బౌల్డయ్యాడు. గ్రీన్ బౌలింగ్‌లో బంతిని అంచనా వేయడంలో విఫలమైన పుజారా బౌల్డయ్యాడు. అంతకుముందు అదే రీతిలో బోలాండ్ బౌలింగ్‌లో గిల్ కూడా ఔటయ్యాడు."పుజారా లాంటి సీనియర్ ఆటగాడు బంతిని తప్పుగా అంచనా వేయడం నిరాశపరిచింది. ఫ్రంట్ ఫుట్ సరిగా వాడకుండా బంతిని వదిలేయడం దారుణం. అతడి ఫ్రంట్ ఫుట్ బంతివైపు వెళ్లాల్సింది. అతడు ఆ బంతిని ముందు ఆడాలని అనుకున్నాడు. కానీ వెంటనే తన నిర్ణయాన్ని మార్చుకొని బంతిని విడిచిపెట్టాడు.అందుకు తగ్గ ప్రతిఫలం అనువభవించాడు. ఆఫ్‌స్టంప్ ఎగిరిపోయింది. ఆ సమయంలో ఆఫ్‌స్టంప్‌కు వెళ్లాల్సిన అతడి ఫ్రంట్ ఫుట్ మిడిల్ స్టంప్‌పైనే ఉండిపోయింది. కానీ అతడు మాత్రం తన ఫ్రంట్ ఫుట్ ఆఫ్‌స్టంప్ పైనే ఉందని అనుకున్నాడు. ఇక శుబ్‌మన్ గిల్ కూడా ఇదే తరహాలో తన వికెట్‌ను కోల్పోయాడు.ఇంగ్లండ్ పిచ్‌లపై బంతిని ఆడకుండా వదిలేయాలి అనుకున్నప్పుడు చాలా జాగ్రత్త వహించాలి. ఆఫ్‌స్టంప్ దగ్గరగా ఉన్నప్పుడు అలా చేయాలి. శుభమాన్ గిల్ తన ఫుట్‌వర్క్‌లో విషయంలో కాస్త బద్ధకంగా కనిపించాడు. అయితే గిల్ ఇంకా నేర్చుకునే దశలో ఉన్నాడు. కానీ పుజారాకు ఏమైంది" అని కామెంటరీ సందర్భంగా రవిశాస్త్రి పేర్కొన్నాడు.

# ఐపీఎల్‌లో దుమ్మురేపారు.. ఇక్కడ మాత్రం చేతులెత్తేశారు! అట్లుంటది మనవాళ్ల తోటి



లండన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరగుతున్న వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో టీమిండియా టాపర్డర్ ఆటగాళ్లు తీవ్ర నిరాశపరిచారు. ఆసీస్ బౌలర్లు నిప్పులు చెరగడంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత జట్టు..5 వికెట్లు కోల్పోయి 151 పరుగులు చేసింది. ఇక కెప్టెన్ రోహిత్ శర్మ తన పేలవ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఈ మ్యాచ్‌లో 15 పరుగులు చేసిన రోహిత్ శర్మ.. కమ్మిన్స్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు.ఆ తర్వాత అద్భుతమైన ఫామ్‌లో ఉన్న శుబ్‌మన్ గిల్(13) కూడా రోహిత్ బాటలోనే నడిచాడు. రోహిత్ ఔటైన వెంటనే గిల్ కూడా పెవిలియన్‌కు చేరాడు. ఈ సమయంలో సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, పుజారా భారత ఇన్నింగ్స్‌ను చక్కదిద్దుతారని అంతా భావించారు. కానీ వరుస క్రమంలో వీరిద్దరికూడా తమ వికెట్లను సమర్పించుకున్నారు. ఈ సమయంలో క్రీజులోకి వచ్చిన జడేజా(51 బంతుల్లో 48) ఆసీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి స్కోర్ బోర్డును కాస్త ముందుకు కదిలించాడు.అయితే జడేజా కూడా రెండో రోజు

ఆటముగిసే ఆఖరిలో ఔటయ్యాడు. ప్రస్తుతం క్రీజులోఅజింక్య రహానే(29), కేఎస్ భరత్(5) పరుగులతో ఉన్నారు. ఈ గడ్డుపరిస్థితుల నుంచి జట్టు గట్టక్కించే భారం మొత్తం రహానే పైనే ఉంది. ఇక ఇది ఇలా ఉండగా.. ప్రతిష్టాత్మక మ్యాచ్‌లో దారుణంగా విఫలమైన భారత ఆటగాళ్లపై అభిమానులు విమర్శల వర్షం కురిపిస్తున్నారు.ఐపీఎల్‌లో దుమ్మురేపారు.. కీలక మ్యాచ్‌లో మాత్రం చేతులేత్తాశారు అంటూ నెటిజన్లు ట్రోలు చేస్తున్నారు. కాగా శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి ఈ ఏడాది ఐపీఎల్‌లో అద్భుతమైన ప్రదర్శన కనబరిచిన సంగతి తెలిసిందే. కానీ డబ్ల్యూటీసీ ఫైనల్ మ్యాచ్‌లో తమ ఫామ్‌ను కొనసాగించలేకపోయారు. కాగా ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులకు ఆలౌటైంది.

# బ్యాటింగ్ ఎంచుకోవాల్సింది: మాజీ కోచ్ రవిశాస్త్రి



ఆస్ట్రేలియాతో డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమ్‌ఇండియా సానుకూల దృక్పథాన్ని ప్రదర్శించలేకపోయిందని, అందుకే టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుందని భారత జట్టు మాజీ కోచ్ రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు.జట్టు రక్షణాత్మక ధోరణి పట్ల అతను నిరాశ వ్యక్తం చేశాడు. "టాస్ గెలిచినా భారత్ ఫీల్డింగ్ ఎంచుకుంది. అలాగే బౌలింగ్‌లో నలుగురు పేసర్లు, ఓ స్పిన్నర్‌తో బరిలో దిగింది. ఒకవేళ సానుకూల దృక్పథం ఉండి ఉంటే కచ్చితంగా మొదట బ్యాటింగ్ చేయాల్సింది.తొలి సెషన్‌లో జాగ్రత్తగా ఆడి, ఆపై మొదటి రోజు 250 పరుగులు చేసినా బాగుండేది. ఇప్పుడు ఆస్ట్రేలియాదే పైచేయి. భారత్ తిరిగి పోటీలోకి రావాలన్నా.. అది ప్రత్యర్థి మీదే ఆధారపడి ఉంది.వాళ్లు గొప్పగా బ్యాటింగ్ చేశారు. ముఖ్యంగా తొలి రోజు అద్భుతంగా ఆడి పట్టు సాధించారు" అని రవిశాస్త్రి పేర్కొన్నాడు. తొలి రోజు ఆటలో ఓ దశలో ఆసీస్‌ను 76/3తో భారత్ కట్టడి చేసినట్లే కనిపించింది. కానీ ఆ తర్వాత స్మిత్, హెడ్‌ను ఆపలేక చేతులెత్తేసింది.

# రీఎంట్రీలో ఆపద్బాంధవుడి పాత్ర.. భారత్ తరపున తొలి బ్యాటర్‌గా

టీమిండియా స్టార్ అజింక్యా రహానే టెస్టు పునరాగమనం ఘనంగా చాటుకున్నాడు. దాదాపు 512 రోజుల తర్వాత నేరుగా డబ్ల్యూటీసీ ఫైనల్ ద్వారా టెస్టు




ఆడుతున్న రహానే అద్భుత ఇన్నింగ్స్‌తో మెరిశాడు.ఆస్ట్రేలియాతో డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియా కష్టకాలం ఎదుర్కొంటున్న సమయంలో రహానే ఆపద్బాంధవుడి పాత్ర పోషిస్తూ సూపర్ ఫిఫ్టీతో మెరిశాడు.ఆసీస్ పేసర్ల దాటికి బ్యాటింగ్ చేయడానికి ప్రతికూలంగా ఉన్న పరిస్థితుల్లో రహానే 92 బంతుల్లో హాఫ్ సెంచరీ మార్క్ సాధించాడు. రహానే టెస్టు కెరీర్‌లో ఇది 26వ అర్థశతకం కావడం విశేషం. ఈ నేపథ్యంలోనే అజింక్యా రహానే టీమిండియా తరపున డబ్ల్యూటీసీ ఫైనల్లో అర్ధసెంచరీ నమోదు చేసిన తొలి ఆటగాడిగా నిలిచాడు.2021లో టీమిండియా కివీస్‌తో తొలి డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడినప్పటికి ఆ మ్యాచ్‌లో ఒక్క భారత్ బ్యాటర్ కూడా హాఫ్ సెంచరీ అందుకోలేకపోయాడు. అప్పటి మ్యాచ్‌లోనూ రహానే 49 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవడం విశేషం. తాజాగా ఆసీసీతో జరుగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్లోనూ టీమిండియా బ్యాటింగ్ లైనప్ కుదేలైనప్పటికి రహానే ఒక్కడే ఒంటరిపోరాటం చేస్తూ టీమిండియాను కాపాడే ప్రయత్నం చేస్తున్నాడు.ఇటీవలే ఐపీఎల్ సీఎస్‌కే తరపున అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్న రహానే అదే ఫామ్‌ను ఇక్కడా కంటిన్యూ చేయడం సంతోషదాయకం. టి20ల్లో తన వేగవంతమైన ఆటతో అలరించిన రహానే టెస్టులకు వచ్చేసరికి తనలోని టెస్టు స్పెషలిస్ట్‌ను బయటికి తీశాడు.

# టీమిండియాకు ఇదేమి కొత్తకాదు.. గెలిచే ఛాన్స్ ఉందా? కనీసం డ్రా అయినా



లండన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో టీమిండియా పేలవ ప్రదర్శన కనబరుస్తుంది. తొలి ఇన్నింగ్స్‌లో బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో భారత జట్టు విఫలమైంది.ముఖ్యంగా భారత టాపర్డర్ కుప్పకూలింది. రోహిత్ శర్మ(15), విరాట్ కోహ్లి(14), పుజారా(14), గిల్(13) వంటి కీలక ఆటగాళ్లు నిరాశపరిచారు.రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత తమ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 151 పరుగులు చేసింది. ఇంకా 318 పరుగులు వెనుకబడి ఉంది. ఇక అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులకు ఆలౌటైంది.టీమిండియాకు ఇదేమి కొత్తకాదు..ఇక టెస్టు మ్యాచ్‌ల్లో టాపర్డర్ విఫలం కావడం భారత జట్టుకు ఇదేమి కొత్త కాదు. గత రెండేళ్లలో కొన్ని టెస్టుల్లో టాపర్డర్ విఫలమైనప్పటికీ.. లోయార్డర్ ఆటగాళ్లు అద్భుతంగా రాణించి జట్టును అదుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. ముఖ్యంగా రవీంద్ర జడేజా, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్ త్రయం చాలా మ్యాచ్‌ల్లో లోయార్డర్‌లో అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడారు. అయితే ఈ త్రయంలో జడేజా ఇప్పటికే పెవిలియన్‌కు చేరగా.. పంత్, అయ్యర్ ఈ మ్యాచ్‌కు అందుబాటులో లేరు.భారత జట్టు తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా కంటే ఇంకా 318 పరుగులు వెనుకబడి ఉంది. ప్రస్తుతం క్రీజులో అజింక్యా రహానే(29), కేఎస్ భరత్(5) ఉన్నారు. ఇప్పటికి ఇంకా టీమిండియా గెలుపు దారులు మూసుకుపోలేదు. కానీ భారత్ విజేతగా నిలవాలంటే అద్భుతాలు జరగాలి. అంతకంటే ముందు రోహిత్ సేన ఫాలో ఆన్ గండం తప్పంచుకోవాలి.భారత్ ఫాలో ఆన్‌కుండా ఉండాలంటే మరో 118 పరుగులు అవసరం. మూడో రోజు రహానే, కెఎస్ భరత్ ఎంత వరకు ఆసీస్ బౌలర్లను ఎదుర్కొంటురన్నదానిపై టీమిండియా భవిష్యత్తు ఆధానపడి ఉంది. రహానేకు విదేశీ పిచ్‌లపై మంచి ట్రాక్ రికార్డు ఉంది కాబట్టి.. అతడి సీనియారిటీని మరోసారి నిరూపించకోవాల్సిన సమయం అసన్నమైంది.మరోవైపు క్రీజులో ఉన్న శ్రీకర్ భరత్ కూడా పంత్‌లా చెలరేగి ఆడాలి. వీరిద్దరూ భారత స్కోర్ బోర్డును 300 పరుగులు వరకు తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తే.. అనంతరం శార్ధూల్ ఠాకూర్‌కు కూడా బ్యాటింగ్ చేసే సత్తా ఉంది కాబట్టి టీమిండియా మ్యాచ్‌లో నిలిచే అవకాశం ఉంటుంది. ఉదాహరణకు భారత తమ తొలి ఇన్నింగ్స్‌లో 350 పరుగులకు ఆలౌటైతే.. ఆసీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 119 పరుగుల ఆధిక్యం లభిస్తోంది.ఈ క్రమంలో సెకెండ్ ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు అద్భుతంగా రాణించి ఆసీస్‌ను తక్కువ పరుగులకే కట్టడిచేస్తే.. టార్గెట్‌ను టీమిండియా ఛేదించే ఛాన్స్ ఉంటుంది.కాగా ఈ మ్యాచ్‌లో విజయం కోసం కాకపోయినా కనీసం డ్రా కోసం టీమిండియా ప్రయత్నించాలి. మ్యాచ్ డ్రాగా ముగిస్తే ఇరుజట్లను సంయుక్త విజేతలగా ప్రకటిస్తారు. అయితే ప్రస్తుత పరిస్థితులును చూస్తే ఆస్ట్రేలియానే ఫేవరేట్‌గా కన్పిస్తోంది.

# ఫ్రెంచ్ ఓపెన్‌లో సంచలనం.. ఫైనల్‌కు చేరిన కరోలినా



పారిస్: అందరి అంచనాలను తారుమారు చేసి చెక్ రిపబ్లిక్‌కు చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారిణి కరోలినా ముకోవా ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఫైనల్లోకి ప్రవేశించింది.గురువారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి సెమీఫైనల్లో ప్రపంచ 43వ ర్యాంకర్ ముకోవా 7-6 (7/5), 6-7 (5/7), 7-5తో ప్రపంచ రెండో ర్యాంకర్, రెండో సీడ్ సబలెంకా (బెలారస్)పై సంచలన విజయం సాధించింది.తన కెరీర్‌లో 17వ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతున్న 26 ఏళ్ల ముకోవా తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోరీ?నలో ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. సబలెంకాతో 3 గంటల 13 నిమిషాలపాటు జరిగిన సెమీఫైనల్ పోరులో నిర్ణాయక మూడో సెట్‌లో ముకోవా 2-5 స్కోరు వద్ద తన సరీ?వస్‌లో 30-40 పాయింట్ల వద్ద ఓటమి ముంగిట నిలిచింది.ఈ కీలక తరుణంలో ముకోవా ఫోర్‌హ్యాండ్ విన్నర్‌తో 40-40తో సమం చేసింది. అనంతరం సబలెంకా రెండు అనవసర తప్పిదాలు చేయడంతో ముకోవా తన సరీ?వస్‌ను నిలబెట్టుకుంది. అనంతరం సబలెంకా సరీవస్‌ను బ్రేక్ చేసి, మళ్లీ తన సరీవస్‌ను కాపాడుకున్న ముకోవా స్కోరును 5-5తో సమం చేసింది.11వ గేమ్‌లో సబలెంకా సర్వీస్‌ను మళ్లీ బ్రేక్ చేసిన ముకోవా 12వ గేమ్‌లో తన సర్వీస్‌ను నిలబెట్టుకొని సెట్‌తోపాటు చిరస్మరణీయ విజయాన్ని దక్కించుకుంది. రెండో సెమీఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్, టాప్ సీడ్ ఇగా స్వియాటెక్ (పోలాండ్) 6-2, 7-6 (9/7)తో 14వ సీడ్ బీట్రిజ్ హదాద్ మయా (బ్రెజిల్)పై గెలిచి మూడోసారి ఫైనల్లోకి అడుగు పెట్టింది. 2020, 2022లలో విజేతగా నిలిచిన స్వియాటెక్ శనివారం జరిగే ఫైనల్లో ముకోవాతో తలపడుతుంది.

# అజింక్య రహానే అరుదైన రికార్డు..



టెస్టు క్రికెట్‌లో టీమిండియా వెటరన్ ఆటగాడు అజింక్య రహానే అరుదైన ఘనత సాధించాడు. టెస్టుల్లో 100 క్యాచ్‌లు అందుకున్న ఏడో భారత ఆటగాడిగా రహానే రికార్డులకెక్కాడు.ఆస్ట్రేలియాతో జరగుతున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో పాట్ కమిన్స్ క్యాచ్ పట్టిన రహానే.. ఈ అరుదైన ఘనతను తన పేరిట లిఖించుకున్నాడు.ఈ జాబితాలో మాజీ క్రికెటర్ రాహుల్ ద్రవిడ్ 209 క్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. అదే విధంగా ప్రపంచక్రికెట్‌లో కూడా ఈ ఘనత సాధించిన లిస్టులో ద్రవిడే తొలి స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానంలో శ్రీలంక దిగ్గజం మహేల జయవర్ధనే (205) ఉన్నారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా తడబడుతోంది.రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు కోల్పోయి 151 పరుగులు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ (15), శుభ్‌మన్ గిల్ (13), చతేశ్వర్ పుజారా (14), విరాట్ కోహ్లి (14) దారుణంగా నిరాశపరిచారు. ప్రస్తుతం క్రీజులో అజింక్యా రహానే(29), కేఎస్ భరత్(5) పరుగులతో ఉన్నారు. అంతకుముందు ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులకు ఆలౌటైంది.

# వీటిని వండకుండా లేదా ఉడికించకుండా పచ్చిగా తినడం ఆరోగ్యకరం..




ఆరోగ్యవంతమైన జీవితానికి పౌష్టికాహారం తీసుకోవడం చాలా అవసరం. కొన్ని ఆహారపదార్థాలను వండుకుని తినడం ఆరోగ్యకరం, అలాంటి ఆహారపదార్థాల్లోని పోషకాలు అవి వండినప్పుడే విడుదలవుతాయి. అదేవిధంగా కొన్ని ఆహార పదార్థాలను పచ్చిగా తినడం ఆరోగ్యకరం.కొన్ని కూరగాయలు, ఆహార పదార్థాలను ఉడికించి తిన్నప్పుడు వాటిలోని పోషకాలు విడుదలవుతాయి. కాబట్టి అటువంటి కూరగాయలను వండే ముందు జాగ్రత్తగా ఉండండి. ఈ పోస్ట్‌లో మీరు ఏ కూరగాయలను ఉడికించకుండా తినవచ్చో చూడవచ్చు.బీట్‌రూట్ బీట్‌రూట్‌లో పొటాషియం మరియు పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది మరియు రక్తపోటును నియంత్రిస్తుంది. మరియు ఇందులో ఫ్లోరైడ్ ఎక్కువగా ఉంటుంది. కానీ ఉడకబెట్టినప్పుడు అందులోని పోషకాలు 1/4 శాతం తగ్గే అవకాశం ఉంది.మధుమేహం, క్యాన్సర్ మరియు గుండె జబ్బులతో పోరాడటానికి ఈ ఆహారాలు సరిపోతాయని మీకు తెలుసా?మధుమేహం, క్యాన్సర్ మరియు గుండె జబ్బులతో పోరాడటానికి ఈ ఆహారాలు సరిపోతాయని మీకు తెలుసా?పాలకూర పాలకూరలో అనేక విటమిన్లు మరియు పోషకాలు ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా పొటాషియం, మెగ్నీషియం, విటమిన్ ఇ, బి6, బి9, ఫోలిక్ యాసిడ్ మరియు కాల్షియం పుష్కలంగా ఉన్నాయి. కానీ ఉడకబెట్టినప్పుడు అందులోని పోషకాలు నీటిలో కరుగుతాయి.వేసవిలో ఇమ్యూనిటిని పెంచి జబ్బులు రాకుండా ఉండాలంటే ఈ టీ తాగితే చాలు...!వేసవిలో ఇమ్యూనిటిని పెంచి జబ్బులు రాకుండా ఉండాలంటే ఈ టీ తాగితే చాలు...! ఆలివ్ నూనె ఆలివ్ ఆయిల్ అనేది అసంతృప్త కొవ్వులు మరియు యాంటీఆక్సిడెంట్లతో కూడిన పదార్థం. గుండెను రక్షించడంలో సహాయపడే యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. ఆలివ్ ఆయిల్ ను వేడి చేస్తే అందులోని మంచి కొవ్వులు అనారోగ్యకరంగా మారి శరీరంలో కొవ్వును పెంచుతాయి. 'ఈ' మూడు పదార్థాలతో ఇంట్లో తయారుచేసిన పానీయం మధుమేహాన్ని నివారిస్తుంది!'ఈ' మూడు పదార్థాలతో ఇంట్లో తయారుచేసిన పానీయం మధుమేహాన్ని నివారిస్తుంది!వెల్లుల్లి వెల్లుల్లి రెబ్బలో ఔషధ గుణాలు మనందరికీ తెలిసిన విషయమే. పౌండ్‌లో పోషకాలు ఎక్కువగా ఉంటాయి మరియు కేలరీలు తక్కువగా ఉంటాయి. ఇది రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది మరియు గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వెల్లుల్లిని వేడి చేసినప్పుడు అది అలిసిన్ అనే రసాయనాన్ని విడుదల చేస్తుంది, ఇది ఆరోగ్యానికి మంచిది కాదు.ఉల్లిపాయలు ఉల్లిపాయను తరిగినప్పుడు అది మీ కళ్ళు మండేలా చేస్తుంది, కానీ దాని యాంటీఆక్సిడెంట్ లక్షణాలు దీనిని అద్భుతమైన శోథ నిరోధక పదార్థంగా చేస్తాయి. అందుకే ఉత్తర భారతీయులు తమ ఆహారంలో ఉడకని ఉల్లిపాయలను ఎక్కువగా తింటారు. ఉల్లిపాయలను ఉడకబెట్టడం వల్ల అందులోని చక్కెర అణువులను మోనోశాకరైడ్‌లుగా మారుస్తుంది. ఇది కూడా ఒక రకమైన చక్కెర, కాబట్టి దీనిని నివారించడానికి ఉల్లిపాయను వేడి చేయడం మానుకోండి.చాక్లెట్ చాక్లెట్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రక్త ప్రసరణను పెంచుతుంది మరియు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. మరియు మెదడు ఆరోగ్యాన్ని పెంచుతుంది. కానీ దీనిని వేడిగా తింటే దానిలోని అన్ని ఆరోగ్య గుణాలను కోల్పోయి కేవలం తీపి మరియు రుచికరమైన పదార్థంగా మారుతుంది.నట్స్‌లో ట్స్‌లో ఫైబర్, విటమిన్ ఇ, మెగ్నీషియం మరియు ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇందులో సంతృప్త కొవ్వులు పుష్కలంగా ఉంటాయి మరియు మనం దానిని వేడి చేసినప్పుడు, దాని విషపూరితం పెరుగుతుంది. వేయించడం వల్ల అందులోని పోషకాలు తగ్గి క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఎక్కువ.కొబ్బరి కొబ్బరి మంచి నీటి వనరు. ఇందులో విటమిన్ సి, ఫైబర్, మెగ్నీషియం మరియు పొటాషియం వంటి అనేక పోషకాలు ఉన్నాయి. దీన్ని వేడి చేయడం లేదా ఉడికించడం వల్ల అందులోని పోషకాలపై ప్రభావం చూపుతుంది. కొబ్బరిలో పూర్తి పోషకాలు అందాలంటే, ఉడికించకుండా తినడం మంచిది.బెర్రీలుఈపండ్లలో విటమిన్ సి, ఫైబర్ మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అన్ని బెర్రీలు రక్తపోటును తగ్గించడంలో సహాయపడతాయి. ఇందులోని పాలీఫెనాల్స్ వేడిచేసినప్పుడు కుళ్లిపోయే అవకాశం ఉంది. కాబట్టి వేడి చేయకుండా తినడం మంచిది.

# మీ బాడీ ఫ్యాట్ ను కరిగించాలనుకుంటున్నారా?అయితే రాత్రిపూట దీన్ని తినకూడదు



మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నారా? అలాంటప్పుడు మొదటగా మీ ఆహారపు అలవాట్లపై దృష్టి పెట్టాలి. మీరు కొన్ని ఆహారాలను తినడం మరియు ఇతరులకు దూరంగా ఉండటం ద్వారా ఆహార ప్రణాళికను అనుసరించడం ద్వారా బరువు తగ్గవచ్చు. బరువు తగ్గాలంటే తేలికైన రాత్రి భోజనం చేయడమే. మన శరీరం గడియారం ప్రకారం పనిచేస్తుంది. ప్రతి ఒక్కరి జీర్ణవ్యవస్థ ఉదయం మరియు రాత్రి బలహీనంగా ఉంటుంది. అందుకే నిద్రవేళకు ముందు కార్బోహైడ్రేట్లు, కేలరీలు మరియు కొవ్వు తక్కువ ఉన్న ఆహారాలు తినడం మంచిది. కానీ మీరు రాత్రిపూట ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొద్ది మొత్తంలో తినాలని నిర్ధారించుకోండి. బరువు తగ్గాలనుకునే వారు రాత్రిపూట దూరంగా ఉండాల్సిన కొన్ని ఆహార పదార్థాల గురించి ఈ కథనంలో చదవవచ్చు. సోడా సోడా వంటి చక్కెర పానీయాలు మీ శరీరానికి చెత్త శత్రువు కావచ్చు. ముఖ్యంగా మీరు బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్నట్లయితే. సోడాలు ఎటువంటి పోషకాలను అందించవు మరియు చాలా ఖాళీ కేలరీలను కలిగి ఉంటాయి, ఇవి మీ శరీర బరువును పెంచగలవు. ఇది మధుమేహం, గుండె జబ్బులు మరియు ఊబకాయం ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. మధుమేహం, క్యాన్సర్ మరియు గుండె జబ్బులతో పోరాడటానికి ఈ ఆహారాలు సరిపోతాయని మీకు తెలుసా? ఫాస్ట్ ఫుడ్స్ నేటి బిజీ కాలంలో ఫాస్ట్ ఫుడ్ బాగా పాపులర్ అయింది. అయితే ఇవి చాలా రకాలుగా శరీరానికి హానికరం. రాత్రిపూట అలాంటి ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది. రాత్రిపూట ప్రాసెస్ చేసిన మాంసాహారం తినడం వల్ల అధిక రక్తపోటు, గుండె జబ్బులు మరియు ఊబకాయం వంటి ఆరోగ్య పరిస్థితులు ఏర్పడతాయి. ప్రాసెస్ చేసిన మాంసాలలో ట్రాన్స్ ఫ్యాట్, ఉప్పు మరియు చక్కెర అధికంగా ఉంటాయి. అంతేకాకుండా ఇందులో ఉండే అదనపు క్యాలరీలు బరువు పెరగడానికి కారణమవుతాయి. ఎనీటతినివ ఖీతిఇఫ్త్ర ఈనీనీటబ: అయోడిన్ లోపం థైరాయిడ్ పనిచేయకపోవటానికి కారణం కావచ్చు; వీటిని తినడం అలవాటు చేసుకోండి పిజ్జా పిజ్జా అత్యంత రుచికరమైన ఆహారాలలో ఒకటి. అందువల్ల, ఇది ప్రపంచంలోని అత్యంత ప్రజాదరణ పొందిన ఆహారాలలో ఒకటి. కానీ వాటిలో ఉండే పెద్ద మొత్తంలో చీజ్ శరీరానికి చాలా కొవ్వును చేరవేస్తుంది. చక్కెర మరియు శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు కూడా మీ ఆరోగ్యానికి వ్యతిరేకంగా ఉంటాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే, రాత్రిపూట మీ ఆహారంలో వీటిని నివారించడం మంచిది.ఆతివబి:షేన్ వార్న్ తీసుకున్న లిక్విడ్ డైట్ శరీరానికి ఎంత హానికరమో తెలుసా... గింజలు బాదం, వాల్‌నట్, జీడిపప్పు, పిస్తా వంటి నట్స్‌లో పోషక విలువలు ఎక్కువగా ఉంటాయని అందరికీ తెలిసిన విషయమే. అయితే, ఆరోగ్య ప్రయోజనాలతో పాటు, వీటిలో కేలరీలు కూడా ఎక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి రాత్రిపూట దీన్ని తినడం హానికరం. నిద్రపోయే ముందు శారీరక శ్రమ లేనందున, శరీరం శక్తి కోసం అధిక కేలరీలను ఉపయోగించాల్సిన అవసరం లేదు. మరియు అది లావుగా ఉంచుతుంది. కాబట్టి బరువు తగ్గడానికి పడుకునే ముందు నట్స్ తినడం మంచిది కాదు. బదులుగా, ఉదయం లేదా వ్యాయామానికి ముందు వాటిని తినండి. ఐస్ క్రీం డిన్నర్ తర్వాత డెజర్ట్ తీసుకుంటే బాగుంటుందని అనిపించవచ్చు. అది జరిగినప్పుడు, మీ ఆలోచన ఐస్ క్రీం అవుతుంది. కానీ ఈ స్వీట్లు మీ బరువు తగ్గే ప్రయాణానికి ఆటంకం కలిగిస్తాయి. ఐస్‌క్రీమ్‌లలో కొవ్వు మరియు కృత్రిమ చక్కెరలు ఉంటాయి, ఇవి శరీరానికి అనవసరమైన కేలరీలను అందిస్తాయి. కాబట్టి రాత్రిపూట ఐస్‌క్రీమ్ తినడం మానుకోండి. పండ్ల రసం మీరు రాత్రిపూట ప్యాక్ చేసిన జ్యూస్‌లకు దూరంగా ఉండాలి. ఎందుకంటే వాటిలో చాలా కృత్రిమ చక్కెర ఉంటుంది. తాజా రసంలో లభించే ఫైబర్ మరియు ఇతర ముఖ్యమైన పోషకాలు వాటిలో ఉండవు. ఇటువంటి ప్యాక్ చేయబడిన జ్యూస్‌లు ఊబకాయం యొక్క ప్రమాదాన్ని పెంచుతాయి, ముఖ్యంగా పిల్లలలో. ఫ్రెంచ్ ఫ్రైస్ ఫ్రెంచ్ ఫ్రైస్ ఇంట్లో చేసినా లేదా ఆర్డర్ చేసినా రుచికరమైన వంటకం అనడంలో సందేహం లేదు. సాధారణంగా దీనిని చిన్న చిరుతిండిగా తింటారు కాబట్టి దీని దుష్ప్రభావాల గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కానీ వీటిలో కొవ్వు, కేలరీలు మరియు ఉప్పు ఎక్కువగా ఉంటాయి. ఇవన్నీ మీ కొవ్వును పెంచడానికి కారణమవుతాయి. వీటితో పాటు చాలా మంది కెచప్ వంటి అధిక చక్కెర సాస్‌లను ఉపయోగిస్తారు. దీనివల్ల శరీరంలో ఎక్కువ కేలరీలు ఖర్చవుతాయి. వేరుశెనగ వెన్న వేరుశెనగ వెన్న ఆరోగ్యకరమైన పోషకాహార వనరుగా పిలువబడుతుంది. చాలా సందర్భాలలో ఇది నిజం. అయినప్పటికీ, వాణిజ్య వేరుశెనగ వెన్న జోడించిన చక్కెర, ఉదజనీకృత కూరగాయల నూనెలు మరియు చాలా ఉప్పుతో తయారు చేస్తారు. ఇది అనారోగ్యకరమైన ఆహారంగా మారుతుంది. వీటిలో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి రాత్రిపూట వీటికి దూరంగా ఉండాలి. చాక్లెట్ మెరుగైన మెదడు పనితీరు మరియు గుండె ఆరోగ్యం వంటి ఆరోగ్య ప్రయోజనాలకు ఇది ప్రసిద్ధి చెందినప్పటికీ, మీరు రాత్రిపూట డార్క్ చాక్లెట్ తినకుండా ఉండాలి. ఇతర జంక్ ఫుడ్‌ల మాదిరిగానే, మెదడు యొక్క రివార్డ్ సిస్టమ్‌ను ప్రభావితం చేసే విధంగా చాక్లెట్‌లను ఎక్కువగా తినకుండా ఉండండి. అవి చాలా కేలరీలను కూడా తీసుకువెళతాయి. కేకులు, కుకీలు శుద్ధి చేసిన పిండితో చేసిన అన్ని ఆహారాలకు దూరంగా ఉండండి. ఎందుకంటే ఈ ఆహారాలు అధిక స్థాయిలో చక్కెర మరియు కొవ్వుతో తయారు చేయబడతాయి. అవి అధిక కేలరీలను కలిగి ఉంటాయి మరియు మనకు ఎటువంటి పోషకాలను ఇవ్వవు.



# రోగనిరోధక శక్తి, శరీరం నిర్విషీకరణ కోసం; వేసవిలో అమృతం వంటిది ఆమ్లా రసం..

ఒక చిన్న గూస్బెర్రీ విటమిన్ సి కి స్టోర్హౌస్. బేబీ గూస్బెర్రీలో విటమిన్ సి కంటెంట్ 2 నారింజలకు సమానం. ఇది ఫైబర్లో నమ్మశక్యం కాని సమృద్ధిగా ఉంటుంది. ఇది మానవ శరీరానికి అవసరమైన అనేక ఇతర ముఖ్యమైన పోషకాలను కూడా అందిస్తుంది. గూస్బెర్రీ అనేక యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. ఇది శరీరం యొక్క రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఉసిరికాయను మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి వరం. మధుమేహ వ్యాధిగ్రస్తులలో షుగర్ లెవల్స్‌ను అదుపులో ఉంచడంలో జామకాయ సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. గూస్బెర్రీ రక్తపోటు మరియు కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా నియంత్రించడంలో సహాయపడుతుంది. ఉసిరికాయ పొడిని థైమ్ లేదా కొబ్బరి నూనెతో కలిపి తలకు పట్టించడం వల్ల జుట్టు నెరసిపోకుండా మరియు శిరోజాలకు సంబంధించిన సమస్యలు నయమవుతాయి. జామకాయను రోజూ తీసుకోవడం వల్ల వృద్ధాప్య ప్రక్రియ నెమ్మదిస్తుంది మరియు యవ్వన చర్మాన్ని ఇస్తుంది. ఉసిరికాయ తినడానికి ఉత్తమ మార్గం దాని రసాన్ని క్రమం తప్పకుండా తాగడం. వేసవిలో నిత్యం ఉసిరికాయ రసం తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేంటో చూద్దాం. శరీరాన్ని చల్లబరుస్తుంది వేసవి తాపంలో మీరు చేయవలసిందల్లా చల్లటి నీటిని తాగడమే. ఈ సమయంలో నారింజ రసం కంటే 20 రెట్లు ఎక్కువ విటమిన్ సి కలిగి ఉన్న ఉసిరికాయ రసాన్ని ఎందుకు ప్రయత్నించకూడదు? విటమిన్ సి వేడి మరియు కాంతి నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్లను ప్రేరేపిస్తుంది. ఉసిరికాయ రసం శరీరంలోని వేడిని కూడా నియంత్రిస్తుంది. ఇది ఒక అవరోధంగా పనిచేస్తుంది మరియు హానికరమైన అతినీలలోహిత కిరణాల నుండి మిమ్మల్ని రక్షిస్తుంది. 'ఈ' మూడు పదార్థాలతో ఇంట్లో తయారుచేసిన పానీయం మధుమేహాన్ని నివారిస్తుంది! రోగనిరోధక శక్తిని పెంచుతుంది ఉసిరికాయలోని రుమాటిక్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఒకరి రోగనిరోధక ప్రతిస్పందనను మెరుగుపరుస్తాయి. ఆక్సీకరణ నష్టం క్యాన్సర్‌తో సహా అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. శరీర కణాలు ఆక్సిజన్‌ను ఉపయోగించినప్పుడు, అవి ఫ్రీ రాడికల్స్ అని పిలువబడే హానికరమైన ఉత్పత్తులను విడుదల చేస్తాయి. గూస్బెర్రీ జ్యూస్ ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఆక్సీకరణ నష్టాన్ని నిరోధించడంలో మరియు పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. వేసవి కాలంలో రోజంతా హైడ్రేటెడ్ గా ఉండాలంటే ఇలా నీళ్లు తాగితే చాలు...! యాంటీ ఏజింగ్ ప్రయోజనాలు




వృద్ధాప్యాన్ని నివారించడంలో ఉసిరికాయ ఉత్తమమైన పండు. ఉసిరికాయ రసాన్ని తేనెతో కలిపి ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా తాగడం వల్ల మచ్చలేని, శుభ్రమైన మరియు ప్రకాశవంతమైన చర్మాన్ని పొందవచ్చు. దోసకాయలో ఈ హానికరమైన ప్రభావాలను గమనించకుండా ఉండకండి.. టాక్సిన్స్ తొలగిస్తుంది కిడ్నీలకు మంచి టానిక్‌గా, కాలేయం పనితీరును పెంచి ఇన్ఫెక్షన్లు రాకుండా చూసేందుకు జామకాయ సహాయపడుతుంది. ఉసిరికాయ రసంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మరియు పాలీఫెనాల్స్ కాలేయం టాక్సిన్స్‌ని తొలగించి ఫ్రీ రాడికల్ బ్లాక్‌కేడ్ నుండి కాపాడుతుంది. ఆరోగ్యకరమైన కాలేయం శరీరం హానికరమైన టాక్సిన్స్ మరియు రసాయనాలను తొలగించడంలో సహాయపడుతుంది. శరీర బరువును నియంత్రిస్తుంది గూస్బెర్రీ బరువు తగ్గడానికి అనువైన మార్గం, ఇది శరీరంలోని జీవక్రియను మెరుగుపరుస్తుంది మరియు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. సరైన జీర్ణక్రియ మరియు శోషణను ప్రోత్సహించడం ద్వారా, ఇది కొవ్వు పేరుకుపోకుండా చేస్తుంది. గూస్బెర్రీ జ్యూస్లో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ఇవి తరచుగా కణాలలో పేరుకుపోయిన టాక్సిన్స్ను తొలగించడంలో సహాయపడతాయి. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం స్త్రీల పునరుత్పత్తి చక్రాలను నియంత్రించడానికి మరియు ఖఅూా వంటి రుగ్మతలను నియంత్రించడానికి గూస్బెర్రీ చాలా ప్రభావవంతమైన చికిత్స. ఇది అన్ని విష రసాయనాలను కడుగుతుంది మరియు జననేంద్రియాలను రక్షించడంలో సహాయపడుతుంది. అందువల్ల, హార్మోన్ల అసమతుల్యత చికిత్సలో మరియు సంతానోత్పత్తిని పెంచడంలో ఇది చాలా సహాయపడుతుంది. జుట్టు ఆరోగ్యం గూస్బెర్రీలో విటమిన్లు మరియు మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి, జుట్టు కుదుళ్లను పోషణ మరియు బలోపేతం చేయడానికి అవసరం. ఈ పోషకాలు జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. గూస్బెర్రీ కొల్లాజెన్ మరియు ఎలాస్టిన్ ఉత్పత్తిని ప్రోత్సహించడంలో కూడా సహాయపడుతుంది, ఇది స్కాల్ప్ యొక్క సురక్షితమైన పెరుగుదలకు సహాయపడుతుంది. యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది వేసవిలో డీహైడ్రేషన్ మరియు యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. 30 మిల్లీలీటర్ల జామకాయ రసాన్ని రోజుకు రెండుసార్లు తాగడం వల్ల మూత్రనాళ ఇన్ఫెక్షన్లు దూరం అవుతాయి. ఒత్తిడిని దూరం చేస్తుంది గూస్బెర్రీ జ్యూస్ ఫ్రీ రాడికల్స్ ను తొలగించడం ద్వారా మీ శరీరాన్ని ఆక్సీకరణ ఒత్తిడి నుండి రక్షిస్తుంది. వేసవిలో జామకాయ రసం తీసుకోవడం వల్ల శరీరం నుండి వేడిని విడుదల చేయడం ద్వారా మీ శరీరం చల్లబరుస్తుంది.

# వేసవిలో ఇమ్యూనిటిని పెంచి జబ్బులు రాకుండా ఉండాలంటే ఈ టీ తాగితే చాలు...!

వేసవి కాలంలో ఆరోగ్యం మరియు శ్రేయస్సు వారి జీవితంలో కుటుంబం తర్వాత రెండవ అత్యంత ముఖ్యమైన విషయం. ఒక అధ్యయనంలో వారు మునుపటి తరాల కంటే ఎక్కువ ఆరోగ్యంగా తింటారని మరియు వ్యాయామం చేస్తారని కనుగొన్నారు. వారి ఆరోగ్యకరమైన ఆహార ఎంపికలు ఆహార పరిశ్రమలో మార్పును తీసుకొచ్చాయి. ఇది ఆరోగ్య ప్రేమికులకు ప్రసిద్ధి చెందిన హెర్బల్ టీలను కలిగి ఉంటుంది. మార్కెట్లో అనేక రకాల హెర్బల్ టీలు అందుబాటులో ఉన్నాయి. కానీ కొన్ని ఆరోగ్యకరమైన హెర్బల్ టీలను కొన్ని ఇంట్లో తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి సులభంగా తయారు చేసుకోవచ్చు. దోసకాయ పుదీనా టీ అటువంటి టీలలో ఒకటి. ఈ టీని తయారు చేయడం సులభం మాత్రమే కాదు, అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. దోసకాయ పుదీనా టీని ఎలా తయారు చేయాలో మరియు ఆ టీ తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం. దోసకాయ పుదీనా టీ ఎలా తయారు చేయాలి? అవసరమైనవి: × గ్రీన్ టీ బ్యాగ్ – 2 × చిన్న దోసకాయ – 1 × పుదీనా ఆకులు – 1 టేబుల్ స్పూన్ × తేనె – 1/4 కప్పు మధుమేహం, క్యాన్సర్ మరియు గుండె జబ్బులతో పోరాడటానికి ఈ ఆహారాలు సరిపోతాయని మీకు తెలుసా? రెసిపీ: × ఒక గిన్నెలో 2 కప్పుల నీళ్లు పోసి మరిగించాలి. × తర్వాత ఆ నీళ్లలో గ్రీన్ టీ బ్యాగ్స్, పుదీనా ఆకులు, కొన్ని దోసకాయ ముక్కలను వేసి 15 నిమిషాలు మూతపెట్టాలి. × అదే సమయంలో 1/4 కప్పు తేనె, 1/4 కప్పు వేడి నీటిలో కలపాలి. × ఇప్పుడు టీని వడకట్టి అందులో తేనె కలిపిన నీటిలో కలపాలి. 4 కప్పుల నీళ్ళు పోసి అందులో కొన్ని దోసకాయ ముక్కలు మరియు ఐస్ క్యూబ్స్ కలిపితే రుచికరమైన దోసకాయ పుదీనా టీ తయారవుతుంది. దోసకాయ పుదీనా టీని రోజూ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పుడు చూద్దాం. వీటిని వండకుండా లేదా ఉడికించకుండా పచ్చిగా తినడం ఆరోగ్యకరం.. కాఫీకి ఉత్తమ ప్రత్యామ్నాయం చాలా మంది ఉదయం లేవగానే తాగే మొదటి డ్రింక్ కాఫీ. అయితే ఖాళీ కడుపుతో కాఫీ తాగడం మంచిది కాదని కొందరు అంటున్నారు. కాబట్టి దోసకాయ పుదీనా టీ కాఫీకి గొప్ప ప్రత్యామ్నాయం మరియు రోజు ఆరోగ్యకరమైన ప్రారంభం కోసం ఉత్తమ పానీయం. 'ఈ' మూడు పదార్థాలతో ఇంట్లో తయారుచేసిన పానీయం మధుమేహాన్ని నివారిస్తుంది! అజీర్తి సమస్య దూరమవుతుంది పుదీనా అజీర్ణం నుండి తక్షణ ఉపశమనాన్ని అందించే ఒక పదార్థం. ఇందులో యాంటీ సెప్టిక్ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నందున, ఇది కడుపు ఉబ్బరాన్ని కూడా నయం చేస్తుంది. మధ్యాహ్న భోజనంలో లేదా వేయించిన పదార్థాలు తిన్న తర్వాత ఒక టంబ్లర్ దోసకాయ పుదీనా టీ తాగడం వల్ల అజీర్ణం రాదు. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది దోసకాయలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది రోగనిరోధక వ్యవస్థ యొక్క అనేక భాగాలలో పాల్గొనవచ్చు. మీరు రోజూ దోసకాయ పుదీనా టీ తాగడం అలవాటు చేసుకుంటే, మీ రోగనిరోధక శక్తి బలపడి, మీ చర్మం ఆరోగ్యంగా మరియు యవ్వనంగా ఉంటుంది. గుండెకు మంచిది రక్తపోటు మరియు రక్త కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో దోసకాయ సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీన్ని బట్టి దోసకాయను రోజూ తీసుకోవడం చాలా మంచిదని తెలుస్తోంది. ఇంకా ఎక్కువగా దోసకాయ పుదీనా టీని రోజూ తాగితే గుండె జబ్బుల బారిన పడకుండా ఉండొచ్చు. శరీరం రిఫ్రెష్ అవుతుంది మీరు అలసిపోయినప్పుడు, శరీరానికి తక్షణ రిఫ్రెష్‌మెంట్ కోసం దోసకాయ పుదీనా టీని త్రాగండి. అంతేకాదు వేసవిలో ఈ డ్రింక్ తాగితే శరీరానికి అవసరమైన హైడ్రేషన్ అందడంతో పాటు అధిక వేడి వల్ల డీహైడ్రేషన్ కూడా రాకుండా చేస్తుంది. మొత్తంమీద దోసకాయ పుదీనా టీ శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది.






## బుర్రలేనోళ్ల దగ్గర పనిచేయడం వల్లే డైరెక్టర్ అయ్యా!



దర్శకుడి తేజ సినీ ప్రస్థానం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎదిగిన దర్శకుడు. బాలీవుడ్ లో కెరీర్ ప్రారంభించి టాలీవుడ్ లో ఫేమస్ అయ్యారు. సినిమాటోగ్రాఫర్ గా ప్రారంభమై దర్శకుడిగా పైకొచ్చారు. మరి ఇదంతా ఎలా సాధ్యమైంది? దర్శకుడిగా ఎదగడానికి ఎవరు స్ఫూర్తి? అంటే ఆసక్తికర విషయాలు రివీల్ చేసారు. 'బుర్రలేని దర్శకుల వద్ద పనిచేయడం కారణంగానే నేను దర్శకుడినయ్యా. లేకపోతే ఇంతటి వాడినయ్యేవాడిని కాదేమో.హిందీలో ఓ సినిమాకి సినిమాటోగ్రఫీ చేస్తున్నప్పుడు హీరోయిన్ కళ్లతో ఎక్స్ ప్రెషన్స్ ఇవ్వాలి. కానీ ఆ హీరోయిన్ సరిగ్గా చేయలేకపోతుంది. ఇదే విషయాన్ని దర్శకుడికి చెప్పా. అయితే నువ్వు చేయ్ అన్నాడు. దీంతో నేను ఆ షాట్ ని డైరెక్ట్ చేసా. ఆసీన్ బాగా వచ్చింది.దీంతో సినిమా మొత్తం నామీద వేసి అతను సెట్స్ కి రావడం మానేసాడు. ఆ సినిమా మొత్తం నేనే డైరెక్ట్ చేసా. అది రిలీజ్ తర్వాత పెద్ద హిట్ అయింది. కానీ ఆ సినిమా ఏంటి అన్నది చెప్పను. అలా చెప్పి అతని స్థాయిని తగ్గించాలనుకోవడం లేదు.కుదిరితే అతని స్థాయిని పెంచాలే గానీ..తగ్గించను. ఎలా దర్శకుడినయ్యానని అడిగారు కాబట్టి చెప్పాను. లేకపోతే చెప్పేవాడిని కాదు. ఈ విషయం ఇంత వరకూ ఎక్కడా చెప్పలేదు. అలాగే సినిమాటోగ్రాఫర్ గా పనిచేసిన కొంత మంది హీరోలు..నిర్మాతలు కూడా నువ్వే డైరెక్ట్ చేయ్...ఆ డైరెక్టర్ చేయడానికి భయడుతున్నాడని అనేవారు.అలాంటి ప్రాజెక్ట్ లు నేను టేకప్ చేసేవాడిని. వాళ్లంతా అలా ప్రోత్సహించారు కాబట్టే ద ర్శకుడిగా మారగలిగాను. లేదంటే ముంబై లో సినిమా టోగ్రాపర్ గానే ఉండిపోయేవాడినేమో' అని అన్నారు.తేజ ముక్కుసూటి మనిషి. ఏ విషయం అయినా ఓపెన్ గా చెబుతారు. అతని వ్యక్తిగత విషయాలపై ఎంత స్వేచ్ఛగా స్పందిస్తారో? సమాజంలో జరుగుతోన్న కొన్ని రకాల పరిణామాలపై అదే స్థాయిలో స్పందించడం ఆయన స్పెషాల్టీ. ఇటీవలే ఆయన డైరెక్ట్ చేసిన 'అహింస' రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. త్వరలో రాక్షర రాజ్యం అనే కొత్త సినిమా రానా హీరోగా తెరకెక్కించబోతున్నారు.

## ఆహా సిద్ధార్థ్ కన్ను కీర్తి సురేష్ మీద పడిందే..!

బాయ్స్ సినిమాతో హీరోగా పరిచయమైన సిద్ధార్థ్ దాదాపు రెండు దశాబ్దాలుగా తెలుగు తమిళ ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నాడు. టాలీవుడ్ లో నువ్వొస్తానంటే నేనొద్దంటానా బొమ్మరిల్లు సినిమాలతో స్టార్ రేంజ్ కి వెళ్లిన సిద్ధార్థ్ ఆ తర్వాత సినిమాలతో కెరీర్ గ్రాఫ్ పడిపోయేలా చేసుకున్నాడు. తెలుగు వదిలి తమిళంలో కొన్నాళ్లు సొంత బ్యానర్ లో సినిమాలు చేసిన సిద్ధార్థ్ అక్కడ తన ఫాం కొనసాగించాడు. తెలుగులో సరైన ఛాన్స్ ల కోసం ఎదురుచూస్తున్న సిద్ధార్థ్ కి లాస్ట్ ఇయర్ మహాసముద్రం ఛాన్స్ వచ్చింది.అజయ్ భూపతి డైరెక్షన్లో తెరకెక్కిన మహాసముద్రం సినిమా నిరాశపరచినా సిద్ధు తన తెలుగు ఫ్యాన్స్ కి దగ్గర చేసింది. ఇక లేటెస్ట్ గా టక్కర్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సిద్ధార్థ్. రెండు దశాబ్దాలుగా హీరోగా చేస్తున్న సిద్ధార్థ్ ఇప్పటికీ యంగ్ గా కనిపిస్తున్నాడు.అతని సౌందర్య రహస్యం ఏంటో కానీ తన చార్మింగ్ తో హీరోయిన్స్ ని ఆకర్షిస్తున్నాడు. ఇక సిద్ధార్థ్ తో సినిమా చేసిన ప్రతి హీరోయిన్ తో అతను కొంత రిలేషన్ ని మెయింటైన్ చేస్తాడన్న రూమర్ ఉంది. అఫ్కోర్స్ అది ఫ్రెండ్ షిప్ కావొచ్చు మరేదైనా కావొచ్చు. అంతకుముందు సిద్ధార్థ్ ప్రేయసుల లిస్ట్ లో చాలా మంది హీరోయిన్స్ ఉన్నారు.ప్రస్తుతం అదితి రావు హైదరితో సిద్ధార్థ్ డేటింగ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. సిద్ధార్థ్ తో కలిసి మహా సముద్రం సినిమాలో నటించిన అదితి ఆ సినిమా టైం లో ఇద్దరికి సింక్ కుదరడంతో అలా వారి మధ్య రిలేషన్ మొదలైంది. ప్రస్తుతం ఇద్దరు ఒకే ఇంట్లో ఉంటున్నట్టు తెలుస్తుంది. టక్కర్ సినిమా ప్రమోషన్స్ లో సిద్ధార్థ్ కీర్తి సురేష్ మీద ప్రశంసల వర్షం కురిపించాడు. రీసెంట్ గా దసరా సినిమా చూసిన అతను వెన్నెల పాత్రకి ఫిదా అయ్యానని అన్నారు.ముఖ్యంగా కీర్తి సురేష్ బరాత్ లో చేసే డ్యాన్స్ తెగ నచ్చేసిందని అన్నారు. ఛాన్స్ వస్తే కీర్తితో కలిసి నటించాలని అనుకుంటున్నా అని అన్నారు. అయితే కీర్తి సురేష్ ఫ్యాన్స్ మాత్రం సిద్ధార్థ్ తో కీర్తి సురేష్ నటిస్తే ఆమె కూడా అతని మాయలో పడిపోతుందేమో అని డౌట్ పడుతున్నారు.ఏది ఏమైనా సిద్ధార్థ్ మాత్రం తన లుక్స్ తోనే అమ్మాయిల మనసులు గెలుస్తున్నాడు. టక్కర్ హిట్ పడితే తెలుగులో వరుస సినిమాలు చేయాలని ప్లానింగ్ లో ఉన్నాడు సిద్ధార్థ్. మరి సిద్ధు తిరిగి తెలుగులో ఇలా ప్లాన్ చేయడం తన ఫ్యాన్స్ కి క్రేజీ న్యూస్ అని చెప్పొచ్చు.



## కాబోయే మెగా కోడలు లావణ్య త్రిపాఠి బ్యాక్ గ్రౌండ్!



మెగా వారసుడు వరుణ్ తేజ్- నటి లావణ్య త్రిపాఠి వివాహ బంధంతో ఒకటి కాబోతున్న సంగతి తెలిసిందే. కొన్నేళ్ల ప్రేమకు పెళ్లితో ఫుల్ స్టాప్ పెడుతున్నారు. ఇరు కుటుంబాలు మద్దతు తెలపడంతోనే వివాహానికి సిద్దమయ్యారు. మరికొన్ని గంటల్లో వివాహ తేదీ కూడా బయటకు రాబోతుంది. అంగరంగ వైభంగా మెగా వారసుడి వివాహం జరగనుంది. వరుణ్ -లావణ్య తో ప్రేమలో పడ్డాడు అన్న విషయం ఈ మధ్యనే వెలుగులోకి వచ్చింది.గతంలో ఇద్దరు కలిసి 'మిస్టర్'..'అంతరిక్షం' సినిమాల్లో నటించారు. అప్పుడే స్నేహం మొదలైంది. అది కాస్త ప్రేమగా మారి పెళ్లి వరకూ దారి తీసింది. మరి మెగా వారసుడికి కాబోతున్న వధువు బ్యాక్ గ్రౌండ్ ఏంటి? తల్లిదండ్రులు ఏం చేస్తారు. తోబుట్టువులు ఎంతమంది? లావణ్య బర్త్ ప్లేస్ ఎక్కడ? వంటి వివరాల్లోకి వెళ్తే..లావణ్య త్రిపాఠి ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో జన్మించింది. ఉత్తరాఖండ్ లోని డెహ్రాడూన్ లో పెరిగింది. ఆమె తండ్రి హైకోర్టు న్యాయవాది. తల్లి ఉపాధ్యాయినిగా పదవీ విరమణ చేసింది. ఆమెకు ఒక చెల్లెలు. ఒక తమ్ముడు ఉన్నారు.మార్షల్స్ స్కూల్ విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న తర్వాత ఆమె ముంబైకి వెళ్ళి రిషి దయారాం నేషనల్ కాలేజీలో ఆర్థికశాస్త్రంలో పట్టా పుచ్చుకుంది. ఆమెకు చిన్నప్పటి నుంచీ గ్లామర్ పరిశ్రమలో ప్రవేశించాలని ఉండేది.కానీ తండ్రి కోరిక మేరకు చదువు పూర్తి చేసి తరువాత మోడలింగ్ లో టీవీ కార్యక్రమాల్లోకి ప్రవేశించింది. 2006 లో ఆమె మిస్ ఉత్తరాఖండ్ కిరీటం గెలుచుకుంది. ఆ తర్వాత కొన్నాళ్ల పాటు చదువుకొనసాగించింది. 2012లో 'అందాల రాక్షసి' సినిమాతో టాలీవుడ్ కి ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా మంచి విజయంతో ఆమెకి నటిగా మంచి పేరొచ్చింది. 'భలే భలే మగాడివోయ్'..'సొగ్గాడే చిన్ని నాయనా'.. 'శ్రీరస్తు శుభమస్తు' లాంటి విజయాలు అందుకుంది.ఇవిగాక చాలా సినిమాలు చేసింది. కానీ అవేవి పెద్దగా హిట్ అవ్వలేదు. కొన్ని లేడీ ఓరియేంటెడ్ ప్రయత్నాలు చేసింది. అవి ఆశించిన ఫలితాలివ్వలేదు. కెరీర్ ప్రారంభమై దశాబ్దం దాటినా లావణ్య స్టార్ హీరోయిన్ల లీగ్లో మాత్రం చేరలేకపోయింది. అవకాశాలైతే వచ్చాయి గానీ స్టార్ హీరోయిన్ల సరసన మాత్రం స్థానం దక్కలేదు.

## పూజా హెగ్డే చేతిలో గట్టి సినిమాలే ఉన్నాయిగా

సౌత్ ఇండియన్ స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే ప్రస్తుతం తెలుగులో అగ్రకథానాయికగా దూసుకుపోతోంది. రష్మిక మందన పూజా హెగ్డే మధ్య ప్రస్తుతం టాప్ చైర్ కోసం కాంపిటేషన్ నడుస్తోంది. ఇద్దరు భామలు కూడా నాలుగు నుంచి ఐదు కోట్ల రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. అలాగే ఇద్దరు అగ్ర హీరోలతోనే ఎక్కువ సినిమాలు చేస్తూ ఉన్నారు. అదే సమయంలో బాలీవుడ్ లో కూడా వీరిద్దరూ పాగా వేసే పనిలో ఉన్నారు.ప్రస్తుతం పూజా హెగ్డే సూపర్ స్టార్ మహేష్ బాబుకి జోడీగా గుంటూరు కారం మూవీలో నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. దీనిని కంప్లీట్ చేసిన తర్వాత విజయ్ దేవరకొండకి జోడీగా పరశురామ్ దర్శకత్వంలో మూవీలో పూజా హెగ్డే నటించబోతోందని టాక్. ఇప్పటికే ఆమెని హీరోయిన్ గా దిల్ రాజు టీమ్ ఖరారు చేసిందని తెలుస్తోంది.అలాగే తమిళ్ లో లింగుస్వామి దర్శకత్వంలో కార్తి హీరోగా తెరకెక్కనున్న పయ్యా 2 మూవీలో పూజా హెగ్డేని హీరోయిన్ గా ఖరారు చేశారంట. ఈ మూవీ తెలుగులో అవారా 2గా రానుంది. కార్తి హీరోగా వచ్చిన అవారాకి ప్రీక్వెల్ గా ఈ చిత్రం తెరకెక్కుతోంది. దీంతో పాటు పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రంలో కూడా ఒక హీరోయిన్ గా పూజా హెగ్డే కనిపించనుందని ప్రచారం నడుస్తోంది.ఈ సినిమాలో శ్రీలీల ఇప్పటికే హీరోయిన్ గా ఎంపికైంది. గతంలో ఉస్తాద్ భగత్ సింగ్ కోసం పూజా హెగ్డేని హరీష్ శంకర్ ఖరారు చేశారు. డేట్స్ ఖాళీ లేకపోవడంతో పూజా హెగ్డే ప్లేస్ లోకి శ్రీలీల వచ్చింది. ఈ మూవీలో సెకండ్ హీరోయిన్ రోల్ ఫ్లాష్ బ్యాక్ లో ఉంటుంది. ఒరిజినల్ వెర్షన్ లో అమీ జాక్సన్ చేసిన రోల్ లో పూజా హెగ్డేని తీసుకోనున్నారంట.ఇలా చేతిలో నాలుగు పెద్ద హీరోల చిత్రాలని పూజా హెగ్డే పెట్టుకొని ఉంది. అలాగే హిందీలో కూడా కొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. సర్కస్ కిసికా జాన్ కిసికి భాయ్ మూవీ డిజాస్టర్ అయ్యాయి. అయిన కూడా బాలీవుడ్ హీరోలు పూజా హెగ్డేతో రొమాన్స్ కి ఆసక్తి చూపిస్తున్నారని టాక్ .


## ఎన్టీఆర్ సైఫ్.. కొట్టుకోవడం స్టార్ట్!



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో దేవర మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇప్పటికే రెండు షెడ్యూల్స్ ని కొరటాల కంప్లీట్ చేశాడు. అందులో ఒకటి యాక్షన్ సీక్వెన్స్ రెండోది కంప్లీట్ టాకీ పార్ట్ షెడ్యూల్ కావడం విశేషం. ఇక మూవీలో తారక్ లుక్ ఎలా ఉండబోతోందనేది ఇప్పటికే ఒక స్పష్టత వచ్చేసింది.మాస్ ఆడియన్స్ కి పూనకాలు తెప్పించే రేంజ్ లో బ్లాక్ కలర్ డ్రెస్ లో పవర్ ఫుల్ లుక్ లో తారక్ దేవర చిత్రంలో కనిపించబోతున్నాడు. దీంతో మూవీపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. పాన్ ఇండియా రేంజ్ లో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తోంది. మరో హీరోయిన్ రోల్ చిత్రంలో ఉందంట. దానికోసం బాలీవుడ్ హీరోయిన్ పేరునే పరిశీలిస్తున్నారు.ఇక సైఫ్ ఆలీఖాన్ చిత్రంలో మెయిన్ విలన్ గా నటిస్తున్నాడు. అతని పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉంటుందని చిత్ర యూనిట్ నుంచి వినిపిస్తోన్న మాట.ఇదిలా ఉంటే ఈ మూవీకి సంబందించిన థర్డ్ షెడ్యూల్ తాజాగా స్టార్ట్ అయ్యింది. ఈ షెడ్యూల్ 20 రోజుల పాటు ఉంటుందంట. జూనియర్ ఎన్టీఆర్ సైఫ్ ఆలీఖాన్ మధ్య పోరాట ఘట్టాలని ఈ షెడ్యూల్ లో పూర్తి చేయనున్నారని టాక్.ఈ ఎపిసోడ్ మూవీలో హైలైట్ గా గూస్ బాంబ్స్ తీసుకొచ్చే విధంగా ఉంటుందని సమాచారం. జూనియర్ ఎన్టీఆర్ ఈ సినిమా షూటింగ్ నవంబర్ లోపు కంప్లీట్ చేయాలని టార్గెట్ గా పెట్టుకున్నారు. దీనిని కంప్లీట్ చేసిన తర్వాత డిసెంబర్ నుంచి బాలీవుడ్ లో వార్ 2 మూవీ షూటింగ్ లో జాయిన్ అవ్వనున్నాడు. దీనిలో నెగిటివ్ షేడ్స్ ఉన్న రోల్ లో తారక్ కనిపిస్తాడంట.వార్ 2 షూటింగ్ కంప్లీట్ చేసి ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో చిత్రాన్ని వచ్చే ఏడాది మార్చి ఏప్రిల్ లో సెట్స్ పైకి తీసుకొని వెళ్లనున్నట్లు సమాచారం. ఇక ఈ చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్ కి జోడీగా ప్రియాంకా చోప్రాని తీసుకొనే ప్రయత్నం ప్రశాంత్ నీల్ చేస్తున్నారంట.



## బాలయ్య అస్సలు గ్యాప్ ఇవ్వట్లే



నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు. ఒకప్పటిలా కాకుండా ఇప్పుడు కాస్తా ఫేమ్ సక్సెస్ ట్రాక్ లో ఉన్న దర్శకులతోనే మూవీస్ కమిట్ అవుతూ ఉన్నాడు. ఈ ఏడాది వీరసింహారెడ్డి మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చి బ్లాక్ బస్టర్ హిట్ ని బాలయ్య అందుకున్నాడు. ఇప్పుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో భగవంత్ కేసరి మూవీ చేస్తున్నాడు.ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. చిత్రంలో కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తోంది. శ్రీలీల కీలక పాత్రలో కనిపించబోతోంది. ఇక మూవీ టీజర్ బాలయ్య బర్త్ డే సందర్భంగా రిలీజ్ కానుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు బాబీ దర్శకత్వంలో బాలయ్య 109 మూవీ చేయనున్నాడంట. సితారా ఎంటర్టైన్మెంట్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించబోతోంది.భగవంత్ కేసరి మూవీ కంప్లీట్ అవ్వగానే బాబీ దర్శకత్వంలో చిత్రాన్ని సెట్స్ పైకి తీసుకొని వెళ్ళనున్నాడు. వీలైనంత వేగంగా కంప్లీట్ చేసి వచ్చే ఏడాది వేసవి కానుకగా రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారంట. దీంతో పాటుగానే బోయపాటి శ్రీను దర్శకత్వంలో పొలిటికల్ బ్యాక్ డ్రాప్ లో ఒక చిత్రాన్ని కూడా బాలయ్య స్టార్ట్ చేయబోతున్నాడు.ఈ రెండు చిత్రాలు ఒకేసారి సెట్స్ పైకి తీసుకొని వెళ్లాలని బాలయ్య అనుకుంటున్నాడు. ముందుగా బోయపాటి శ్రీను చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారంట.మొత్తానికి బాలయ్య కెరియర్ లో ఇప్పుడు జెట్ స్పీడ్ తో వరుస సినిమాలు చేస్తూ నందమూరి అభిమానులకి బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ ఇస్తున్నాడు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న భగవంత్ కేసరి కూడా బ్లాక్ బస్టర్ హిట్ కావడం ఖాయం అనే మాట వినిపిస్తోంది. ఇక బోయపాటి దర్శకత్వంలో మూవీ అఖండ సీక్వెల్ గా ఉంటుందని ప్రచారం నడుస్తోంది. అయితే ప్రస్తుతం రాజకీయాలని లక్ష్యంగా చేసుకొని కథాంశం సిద్ధం చేస్తున్నారంట. గీతా ఆర్ట్స్ 14 రీల్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల మాట.

## ఆదిపురుష్.. బ్రేక్ అయ్యే ఫస్ట్ రికార్డు ఇదే

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన ఆదిపురుష్ మూవీ జూన్ 16న థియేటర్స్ లో రిలీజ్ కాబోతోంది. ఓం రౌత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం రామాయణం కథ ఆధారంగా ఆవిష్కరించారు. శ్రీరాముడి పాత్రలో ప్రభాస్ ఈ చిత్రంలో కనిపిస్తున్నాడు. సిల్వర్ స్క్రీన్ పై రఘురాముడిగా ప్రభాస్ చేసే యుద్ధం వానర సైన్యాన్ని వెంట పెట్టుకొని అసురాదిపతి లంకేష్ రావణ్ తో చేసే పోరాటాలు ఆదిపురుష్ లో హైలైట్ గా నిలవనున్నాయి.ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు ట్రైలర్స్ ప్రేక్షకులని భాగా ఆకట్టుకున్నాయి. అంచనాలు అమాంతం పెరిగిపోయాయి. కచ్చితంగా ప్రభాస్ కెరియర్ లో మరో బ్లాక్ బస్టర్ హిట్ మూవీగా ఆదిపురుష్ మారుతుందని అంచనా వేస్తున్నారు. అలాగే వెయ్యి కోట్ల కలెక్షన్స్ కూడా ఈ చిత్రం అందుకునే ఛాన్స్ ఉందని ట్రేడ్ పండితులు చెబుతున్నారు.ఆదిపురుష్ ఇప్పటికే ఇండియాలోనే హైయెస్ట్ బిజినెస్ జరిగిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ చిత్రం రిలీజ్ అయిన మొదటి రోజే మరో రేర్ రికార్డ్ క్రియేట్ అవుతోంది.ఇండియన్ సిల్వర్ స్క్రీన్ పై వరుసగా మూడు సినిమాలతో మొదటి రోజు 100 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసిన హీరోగా ప్రభాస్ నిలుస్తాడు. సాహో సినిమా మొదటి రోజు వంద కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసింది. అలాగే రాధేశ్యామ్ కూడా ఫస్ట్ డే వంద కోట్లు కలెక్ట్ చేసింది.అయితే రెండో రోజు నుంచి రాధేశ్యామ్ కలెక్షన్స్ కంప్లీట్ గా డ్రాప్ అయిపోయాయి. కారణం సినిమాలో కంటెంట్ ఆడియన్స్ కనెక్ట్ కాకపోవడమే. ఇప్పుడు ఆదిపురుష్ కూడా వరల్డ్ వైడ్ గా మొదటి రోజు వంద కోట్ల గ్రాస్ ని చాలా ఈజీగా అందుకుంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఇక మూవీకి పాజిటివ్ టాక్ వస్తే మాత్రం బాహుబలి 2 రికార్డులకి ఆదిపురుష్ ఎసరు పెట్టె ఛాన్స్ ఉంది.మరి హై ఎక్స్ పెక్టేషన్స్ తో ప్రేక్షకుల ముందుకి రాబోతోన్న జానకి రాఘువుల కథ ఆడియన్స్ ని ఏ మేరకు మెప్పిస్తుంది అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

### రోడ్డు ప్రమాదంలో గాయపడిన కుందవరం సతీష్ ను పరామర్శించిన ఆళ్లగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య



ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 9 :- ఆళ్ళగడ్డ నియోజకవర్గం, ఉయ్యాలవాడ మండలం, కొండుపల్లె గ్రామానికి చెందిన క్రియాశీల జనసైనికుడు కుందవరం సతీష్ ప్రమాదంలో వెన్నుపూసకు బలమైన గాయం కారణంగ రెండు కాళ్లు చేతులు పనిచేయడం లేదు సతీష్ ని ఆయన స్వగ్రామం కొండపల్లి గ్రామంలో ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించిన ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య ,సతీష్ కుటుంబానికి మైలేరి మల్లయ్య జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయం అందిస్తామని తెలియజేశారు. సతీష్ ను పరామర్శించిన జనసేన నాయకులు ఆకుల సురేంద్ర, వెంకటసుబ్బయ్య, రాజారాం, ఆంజనేయులు, నాగేంద్ర, గుర్రప్ప, చైతన్య, ప్రతాప్, పవన్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ నగర మేయర్ కు పలువురు అభినందనలు





కర్నూల్ ప్రతినిధి జూన్ 9 విభారే న్యూస్.ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వల్లే తనకు అరుదైన గౌరవం లభించిందని నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. ఆల్ ఇండియా మేయర్స్ ఆఫ్ కౌన్సిల్ కార్యనిర్వాహక సభ్యుడిగా నియమితులైన సందర్భంగా శుక్రవారం మేయర్ క్యాంపు కార్యాలయంలో ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధికి ముఖ్యమంత్రి చూపిన ప్రత్యేక చొరవతో రాష్ట్రంలో కర్నూలు 2వ ర్యాంకు సాధించిందని, అందుకు అమలు చేసిన ప్రణాళికల ఆవశ్యకతను దృష్టిలో ఉంచుకుని ఏఐసిఎం తనకు కమిటీలో స్థానం కల్పించినట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పలు పర్యాయాలు మేయరుగా పనిచేసిన అనుభవజ్ఞులు ఉన్న తొలిసారి మేయర్ అయినా తనకు రెండేళ్ళకే ఏఐసిఎంలో ప్రాతినిధ్యం వహించే అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. వైయస్ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు రమణ, నారాయణ, విద్యార్థి విభాగం నాయకులు రెడ్డిపోగు ప్రశాంత్, మణిరెడ్డి, కోనేటి వెంకటేశ్వర్లు, మహేష్, హర్ష, మధు, సాయిరాం, కార్పొరేటర్లు, పలువురు అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి. కోటేశ్వరరావు ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు జూన్ 9 విభారె న్యూస్.విజయవాడ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ కమిషనర్, డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.కోటేశ్వరరావును శుక్రవారం ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో పలు సమస్యల గురించి వినతిపత్రం అందజేశారు.



# రాష్ట్ర ప్రభుత్వం సర్దుబాటు పేరుతో పెంచిన కరెంట్ చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలి.

### సిపిఎం డిమాండ్.



కర్నూలు, జూన్ 9విభారె న్యూస్ : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సర్దుబాటు పేరుతో పెంచిన కరెంటు చార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలను ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ భవనం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిపిఎం న్యూ సిటీ కార్యదర్శి టి రాముడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌస్ దేశాయ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకొస్తే కరెంటు చార్జీలు పెంచెను అని చెప్పిన వ్యక్తి, “”మాట తప్పను మడమ తిప్పను””” అని ప్రజలను మోసగించిన వ్యక్తి అధికారంలోకి వచ్చిన తర్వాత బాదుడే బాదుడు కార్యక్రమాన్ని చేపట్టాడని ఆయన ఘాటుగా విమర్శించారు. కరెంట్ చార్జీలను చూస్తే అసలు కంటే కొసరే ఎక్కువ ఉన్నదని ఆయన యద్ధమే చేశారు. ఇంధన సర్దుబాటు చార్జి పేరుతో ప్రతి సంవత్సరం కరెంట్ చార్జీలు పెంచి ప్రజలపై భారం వేయడం దుర్మార్గమైన చర్య అని ఆయన విమర్శించారు. ఒక వినియోగదారుడు కాల్చిన యూనిట్ చార్జీలు 125 రూపాయలు అయితే కష్టం చార్జీలు, మూడు సర్దుబాటు చార్జీలు కలిపి 395 రూపాయలు అవుతుందని మొత్తం బిల్లు 519 రూపాయలు అని, కాల్చిన కరెంటు రేటు కంటే ప్రభుత్వం అదనంగా వేసే భారాలే మోయలేనంతగా ఉన్నదని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు త్రిబుల్ షాక్ ఇచ్చిందని ఆయన విమర్శించారు. గతంలో ఉన్న రెండు సర్దుబాటు చార్జీలకు అదనంగా మరో సర్దుబాటు చార్జీలు కలిపి జూన్ నెలలో బిల్లు వేశారని, బిల్లు చూసినా వినియోగదారుడు కరెంట్ షాక్కు ద్వారా కాకుండా బిల్లు చూసి షాక్ కు గురయ్యాడని ఆయన తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2022లో తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణలో భాగంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని పద్ధతుల్లో జగన్మోహన్ రెడ్డి తూచా తప్పకుండా మోడీ చెప్పిన విధానాన్ని అమలు చేస్తున్నాడని ఆయన విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో కూడా కరెంటు చార్జీలు పెంచడానికి సుముఖత వ్యక్తం చేయని పరిస్థితిలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మాత్రం జగన్మోహన్ రెడ్డి కరెంటు చార్జీల పేరుతో ప్రజలపై మోయలేని భారాన్ని వేస్తున్నాడని, ఇదే కాకుండా భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు, పట్టణాల్లో చెత్త పన్ను, ఇంటి పన్ను, కొళాయి పన్ను పెంచి ప్రజలపై భారాలు వేయడమే పనిగా పెట్టుకున్నాడని ఈయన పద్ధతులు ఇలాగే కొనసాగితే రాబోయే కాలంలో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బిఎస్ రాధాకృష్ణ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ గారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని ప్రజలు ఈ ప్రభుత్వాన్ని సాధనప్పడానికి ఎదురుచూస్తున్నారని వారు విమర్శించారు చంద్రబాబు నాయుడు తరలించినప్పుడు బాదుడే బాధుడని రంగులేసిన పెద్దమనిషి తాను అధికారంలోకి వచ్చిన తర్వాత నవరత్నాల పేరుతో ప్రజల్ని మభ్యపెడుతూ వెనకవైపు నుండి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని చేపట్టాడని వారు విమర్శించారు ప్రభుత్వం తాను పెంచిన యూనిట్ చార్జీలను ఉపసంహరించకపోతే రాబోయే కాలంలో ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అంజిబాబు, సుధాకరప్ప,షరీఫ్,అబ్దుల్లా విజయ్, నర్సింలు, రఫిక్, మహిళా సంఘం నాయకురాలు కేవీస్ పద్మ, పద్మ శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు మెరుగైన సేవలు అందించలేని ప్రజా ప్రతినిధులు హాస్పిటల్ అధికారులు






కర్నూలు, జూన్ 9విభారె న్యూస్ : కర్నూల్ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో దాదాపు 12 కోట్ల నిధులతో వ్యాధి నిర్ధారణ పరీక్షా కేంద్రాన్ని( డయాగ్నొస్టిక్ సెంటర్) గత నెల4 వ తేదీన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడతల రజిని చేతుల మీదుగా హాస్పిటల్ ఉన్నతాధికారులు జిల్లా ప్రజా ప్రతినిధులు పాల్గొని ప్రారంభించి రంగురంగుల ప్రకటనలు ఇచ్చి ఆర్భాటం చేశారు తప్ప ఇప్పటివరకు ఆ ల్యాబ్ లో అవసరమైన పరికరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో హాస్పటల్ ఉన్నతాధికారులు జిల్లా ప్రజా ప్రతినిధులు పూర్తిగా వైఫల్యం చెందారని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు నగర కార్యదర్శి బిసన్న లు విమర్శించారు శుక్రవారం నాడు వారు ఆస్పత్రిలోని నూతనంగా ప్రారంభించిన ల్యాబ్ ను అఖిల భారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సందర్శించారు ల్యాబ్ లో ఇప్పటికీ ఎలక్ట్రిషన్ పనులు ఫ్యాన్లు బియ్యడాల తప్ప ల్యాబ్ కు అవసరమైన పరికరాలు ఒక్కటి కూడా లేకపోవడం హాస్పిటల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు విమర్శించారు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ల్యాబ్ ప్రారంభించి పోవడం తప్ప అది పేద ప్రజలకు ఉపయోగపడుతుందా లేదా అని పరిశీలించవలసిన బాధ్యతను మర్చిపోయారా అని వారిని నిలదీశారు ఇప్పటికైనా ఎంతోమంది పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ పై దృష్టి సారించి మీరు ప్రారంభించిన ల్యాబ్ 35 రోజులు గడుస్తా ఉన్న ప్రజలకు అందుబాటులోకి రాకపోవడానికి దేనికి సంకేతం అని వారు ప్రశ్నించారు హాస్పిటల్ ఉన్నతాధికారులు హాస్పటల్లో నిర్మితమైతే ఉన్న ల్యాబ్ అందుబాటులోకి వచ్చి పేద ప్రజలకు ఉచిత పరీక్షలు త్వర త్వరగా జరిగితే వారికి ఇప్పటివరకు ప్రైవేట్ ల్యాబ్ ల నుండి వస్తున్న కమిషన్లు పోతావన్న భయమా? లేదంటే పేద ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యమా? ఎందుకు ల్యాబ్ పూర్తి చేయలేకపోతున్నారని వారు మండిపడ్డారు నూతన ల్యాబ్ లో పనిచేస్తున్న వారిని హాస్పటల్లో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ఎప్పటికి ప్రజలకు అందుబాటులోకి వస్తుందని అడిగితే దాదాపు మూడు నెలలు పడుతుందని వారు చెప్పడం సిగ్గుచేటు అన్నారు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జిల్లా కలెక్టర్ దీనిపై స్పందించి కేవలం రంగురంగుల గోడలను ప్రారంభాలు చేయడం కాకుండా చిత్తశుద్ధితో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందడం కోసం హాస్పటల్లో నిర్మితమైన కొత్త ల్యాబ్ ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఏఐవైఎఫ్ గా దిశలవారి ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

## భక్తి పారవశ్యంతో ముగిసిన నాగదేవత విగ్రహ ప్రతిష్ట.



ఎమ్మిగనూరు జూన్ 9 విభారె న్యూస్.స్థానిక శ్రీ శ్రీ శ్రీ గజ్జిలమ్మ దేవి దేవాలయంలో గత మూడు రోజుల నుండి విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 3వ రోజు అయిన శుక్రవారం రోజు ఉదయం గం.6.50 ని ల నుండి గం.7.55 ని ల వరకు మిధున లగ్నం నందు శ్రీ గజ్జిలమ్మ దేవత సింహ వాహన, శ్రీ చక్రం, నాగదేవత విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవములు భక్తి పారవశ్యంతో జరిగినవి. ఈ పూజా కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా వీర శైవ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ వై. రుద్ర గౌడ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజ అనంతరం ముఖ్య అతిథికి పూలమాల, దృశ్యాలువతో సన్మానించారు. ఈ పూజా కార్యక్రమాలన్నియూ ఆలయ పూజారి మురళి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం మురళి స్వామి ఆధ్వర్యంలో పూజారులందరినీ వై. రుద్ర గౌడ్ సన్మానించారు. ఈ పూజా కార్యక్రమంలో గత 3 రోజుల నుండి ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ భక్త బృందం పాల్గొని వారి విశిష్ట సేవలను అందించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం కై సమరశీల పోరాటానికి సిద్ధం కావాలి.

**- పిలుపునిచ్చిన సిపిఐ జిల్లా కార్యదర్శి, బి.గిడ్డయ్య.**



ఎమ్మిగనూరు జూన్ 9 విభారె న్యూస్.మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు, నియోజకవర్గాలలో 40 వేల ఎకరాలకు సాగునీరు 1.20 లక్షల జనాభాకు తాగునీరు అందించే రాజోలి బండ డైవర్ట్ స్కీం (ఆర్డీఎస్) కుడి కాలువ నిర్మాణాని కై సిపిఐ శ్రేణులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు.అనంతరం స్థానిక సిపిఐ కార్యాలయంలో నియోజవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ ఎమ్మిగనూరు మండల కార్యదర్శి బీటీ.చిన్నన్న అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి నాలుగేళ్లు పూర్తయినప్పటికీ ఈ జిల్లాలో ఉన్నటువంటి వేదవతి ప్రాజెక్ట్ గుండ్రేవుల ప్రాజెక్టు ఆర్డిఎస్ కుడికాలువ నిర్మాణ పనులు ఇప్పటివరకు ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పశ్చిమ ప్రాంతంలో కరువు,వలసలు రాజమేలుతున్నాయని, కరువును వలసలు నివారించాలంటే ఈ ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేసి పశ్చిమ ప్రాంతాన్ని ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలో ఇప్పుడు వరకు ఈ జిల్లాలో ఏ ఒక్క నియోజకవర్గంలో కూడా ఇండ్లు పూర్తి కాలేదని కేవలం ప్రచార ఆర్భాటానికే జగనన్న కాలనీలనీ, టిడ్కో గృహాలు జిల్లాలో ప్రజలకు పంపిణీ చేయకుండా ప్రభుత్వం పేదలకు అందని ద్రాక్షగా మార్చిందని ఆయన తెలిపారు.ఈ నెల 20,21 తేదీలలో సిపిఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు పత్తికొండ నిర్వహించడం జరిగిందని శిక్షణ తరగతులను సిపిఐ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, పట్టణ సహాయ కార్యదర్శి సమీవుల్లా, సిపిఐ జిల్లా నాయకులు భాస్కర్ యాదవ్, సిపిఐ గోనెగండ్ల మండల కార్యదర్శి నాగప్ప, సిపిఐ సీనియర్ నాయకులు బజారి, కెసి జబ్బర్,దాదావలి,రాజీవ్, రంగస్వామి,బాలు, మహిళా సంఘం నాయకురాలు ఈరమ్మ,నాగవేణిసిపిఐ నాయకులు మల్లికార్జున గౌడ్,వీరేష్, బిజీ.వెంకటేష్, సుంకన్న,నరసింహ చారి, హనుమంతు,శాంతప్ప విజయ్,నాగేంద్ర, జయరాం,నర్సింలు, లచ్చప్ప,తదితరులు పాల్గొన్నారు.

## మక్కా యాత్రకు బయలుదేరిన ముస్లిం పెద్దలకు ఘన సత్కారం

ఆళ్ళగడ్డ ప్రతినిధి జూన్ 9 విభారె న్యూస్:- ఆళ్లగడ్డ పట్టణం నుండి శుక్రవారం హజ్ యాత్రకు బయలుదేరిన పలువురు ముస్లిం మత పెద్దలను హజ్ యస్.మహబూబ్ బాషా, జమాల్ బాషా,లను స్థానిక మసీదు లో ముస్లిం సోదరులు గజమాలతో ఘనంగా సత్కరించారు.పట్టణానికి చెందిన ప్రముఖులు మహబూబ్ బాషా, జమాల్ బాషా, తేలి మాబాష,ఫక్రుద్దీన్ మునీర్ మదీనా రఫీ,జాబుల,పవన్, హుస్సేని, బృందం హజ్ యాత్ర వెళ్లే మత పెద్దలను ఘనంగా సన్మానించారు.. ఇస్లాం ప్రకారం ప్రతి ముస్లిం నిర్వర్తించాల్సిన ఐదు బాధ్యతల్లో మక్కా యాత్ర ఒకటి. కల్మ,రోజా,నమాజ్, జకాత్ అనేవి మిగిలిన నాలుగు భాధ్యతలుగా భావిస్తారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190